
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
20
మంగళవారం 22 ఆగస్టు 2017



పేరుకే సమీకృత హాస్టల్!

- 400 మంది బాలురకోసం నిర్మాణం
- సీట్ల భర్తీ నాలుగో వంతే
- ఆరేళ్లుగా ఇదే వరుస
- భర్తీ చేసేందుకు చొరవ చూపని అధికారులు
- విద్యార్థుల్లేక వెలవెలబోతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహం

4




తూప్రాన్‌లోని సమీకృత వసతి గృహం



పాపన్నపేట ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

ఫలితమివ్వని ప్రజావాణి

- మొక్కుబడిగా మారిన 'గ్రీవెన్స్'
- రూపు మారినా అర్జీదారుల రాత మారలేదు
- సమస్యల పరిష్కారంపై పర్యవేక్షణ కరువు
- జిల్లా స్థాయిలో సమీక్షలు లేవు
- దరఖాస్తుదారులకు తప్పని తిప్పలు



సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి నిర్వహణ రూపు మారినా.. అర్జీదారుల రాత మాత్రం మారలేదు. ఏ మండలం నుంచి ఎన్ని దరఖాస్తులొచ్చాయి. వాటిలో పరిష్కారానికి నోచుకోని అర్జీలెన్ని.. ఈ లెక్కలేవీ జిల్లా యంత్రాంగం వద్ద లేనే లేవు. మొక్కుబడిగా కార్యక్రమాన్ని నిర్వహించడమే తప్ప జిల్లా స్థాయిలో సమీక్షించే వారు లేరు. దీంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. ప్రజా వినతులను ఆన్‌లైన్ చేయకపోవడం, దరఖాస్తు పరిష్కార ప్రక్రియ పురోగతి ఏ దశలో ఉందనే కనీస సమాచారం కూడా అర్జీదారులకు లేకపోవడం మరింత ఇబ్బందికరంగా మారింది. అమలులో తలెత్తుతున్న ఇబ్బందులు, లోటుపాట్లను గుర్తించి సరిచేస్తేనే కార్యక్రమానికి సార్థకత.. ప్రజలకు స్వాంతన

5

అధ్యాపకుడికి దాశరథి అవార్డు



జయప్రకాశ్

- డా.దాశరథి రంగాచార్య సాహిత్య పురస్కారానికి ఎంపికైన జయప్రకాశ్
- 24న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పురస్కారం

4

కల్యాణలక్ష్మికి వయసు గండం!

- ప్రభుత్వ పథకాలకు సమస్యగా మారిన వయసు నిర్ధారణ
- తప్పుల తడకలుగా ముద్రితమవుతున్న నిరక్షరాస్యుల వయస్సు
- మీసేవల్లోనూ నిబంధనలు తప్పకూడదని ఆదేశాలు
- ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు

4 లో



నిధులున్నా నిష్ప్రయోజనం

- పీజీ కాలేజీకి స్థలం కేటాయించడంలో అధికారుల జాప్యం
- అద్దె భవనంలోనే తరగతుల నిర్వహణ

3



అద్దెభవనంలో పీజీ కళాశాల

ఇంటర్వ్యూ

హరితహారానికే ప్రాధాన్యం



• మొక్కల పరిరక్షణకు గ్రీన్ బ్రిగేడ్ కమిటీలు • ఎంపీడీవో జయలక్ష్మి

కంది : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన హరిత హారం కార్యక్రమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్టు మండల అభివృద్ధి అధికారిణి ఎస్పీ జయలక్ష్మి తెలిపారు. ఆంధ్రజ్యోతితో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు.

హరితహార కార్యక్రమం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తున్నాం. హరితహారం ద్వారా కంది, సంగారెడ్డి మండలాల్లో 70శాతం మొక్కలు నాటాం. వాటి పరిరక్షణ కోసం గ్రీన్ బ్రిగేడ్ కమిటీలను గ్రామాల వారీగా ఎంపిక చేశాం.

30శాతం మొక్కలు ఆలస్యంగా నాటేందుకు కారణాలు ఏమిటి?

ఇక మిగిలిన 30శాతం నాటే మొక్కల్లో ఈత మొక్కలు నాటాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. గ్రామాల్లో ఉన్న ప్రధాన రోడ్లకు ఇరువైపుల ఈత మొక్కలు నాటించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. వరుస వానల వల్ల ఈ కార్యక్రమం ఆలస్యమైంది. త్వరలోనే పూర్తి చేస్తాం. ముఖ్యంగా చెరువు గట్లపై మొక్కలు నాటేందుకు ప్రాధాన్యం ఇస్తున్నాం.

గ్రీన్ బ్రిగేడ్ కమిటీ సభ్యుల ప్రధాన విధి ఏమిటి

మొక్కలను సంరక్షించేందుకు గ్రీన్‌బ్రిగేడ్ కమిటీసభ్యులు పని చేస్తారు. ఒక గ్రామానికి 50మంది సభ్యులతో కమిటీ కొనసాగుతుంది.

హరితహారంలో ఏ రకం మొక్కలు ఎక్కువగా నాటుతున్నారు ?

మూడో విడతలో రెండు మండలాల వారీగా లక్ష మొక్కలు నాటాలనేది లక్ష్యం . ఇందులో టేకు, జామ, ఖర్జూరా, మెయిందీ, మామిడి వివిధ పూల మొక్కలు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. మున్సిపల్, పోలీసు, ఎక్సైజ్, జైలు, రెవెన్యూ, పాఠశాలలు, పంచాయతీ తదితర శాఖలకు కూడా మేము మొక్కలు సరఫరా చేశాం. గృహ ఉపయోగాల నిమిత్తం మామిడి మొక్కలను పంపిణీ చేశాం.

కల్యాణ వేంకటేశ్వరుడిని కొలిస్తే..

కోరికలు తీరినట్టే!



• యతిరాజు, పూజారి

కొండాపూర్ : మండల పరిధిలోని తేర్పోల్‌లో వెయ్యి సంవత్సరాల క్రితం ఆలయం నిర్మించిన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రత్యేకత ఉంది. ఇక్కడ కోరికలు కోరుకుంటే స్వామివారు ఇట్టే తీరుస్తాడని గ్రామస్థుల నమ్మకం. పూర్వం ఈ ఊరిలో బంగారు రథం ఉండేది. ద్రవిడ భాషలో రథాన్ని తేర్ అనే వారు అందువల్లనే ఈ ఊరికి తేర్పోల్ అనే పేరు వచ్చింది. ఇక మొగలుల పరిపాలనలో ఈ ఆలయం ధ్వంసమైంది. గ్రామస్థులంతా కలిసి ఆలయాన్ని పునర్ నిర్మించారు. ఏడు సంవత్సరాల నుంచి కల్యాణ వేంకటేశ్వర స్వామికి నిత్యపూజలు, సామూహిక వ్రతాలు సాగుతున్నాయి. ఆలయంలో గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు ప్రతి శనివారం, మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

బీసీ, ఓబీసీలకు అన్ని రంగాల్లో

ప్రాతినిధ్యం కల్పించాలి

• తాటిపల్లి పాండు, కేంద్ర, ప్రభుత్వ రంగ సంస్థల ఓబీసీ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు



కంది : రాష్ట్ర, దేశ జనాభాల్లో ఓబీసీ/బీసీలు 52శాతానికి పైగా ఉన్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో 20శాతం కూడా ప్రాతినిధ్యం లేదు. 5శాతం ఉన్న ఉన్నత కులాల 80శాతం ఆక్రమించాయి. స్వాతంత్ర్యం పొంది 70ఏళ్లు గడిచినా బీసీలు అనేక రంగాల్లో ఇంకా వెనుకబడి ఉండాల్సి వస్తోంది. జనాభా ప్రకారం చట్ట సభలైన అసెంబ్లీ, పార్లమెంట్లలో అన్ని స్థానిక సంస్థల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా ఓబీసీ/బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు ఇవ్వాలి. నిరుద్యోగ బీసీలకు పరిశ్రమల ఏర్పాటుకు రూ.5కోట్ల వరకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలి.

భూములకు ఉండాల్సిన రికార్డులివే!

సదాశివపేట : భూములు ఉన్న ప్రతి రైతు, పట్టాదారు తప్పనిసరిగా భూమి రికార్డుల గురించి తెలుసుకోవాలి. భూముల వివరాలు ఆయా రికార్డుల్లో నమోదై ఉండాలి. వ్యక్తిగత హక్కు పత్రాలు ఉండి, భూమి స్వాధీనంలో ఉన్నప్పుడు మాత్రమే భూమిపై హక్కుకు పూర్తి భద్రత ఉంటుంది.



ఆయా భూములకు సంబంధించి రెవెన్యూ కార్యాలయాల్లో ఉండే రికార్డులివే

భూమి రకం	సంక్రమించిన విధానం	ఉండవలసిన రికార్డులు
1. పట్టాభూమి	కొనుగోలు	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క నెం-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టర్, గ్రామ లెక్క నెం-3, గ్రామ లెక్క నెం-4 రిజిష్టర్డ్ సేల్ డీడ్, ఫారం 13బీ సర్టిఫికెట్, (తెల్ల కాగితంపై కొనుగోలు చేసినట్లయితే).
2. పట్టాభూమి	అసైన్‌మెంట్	పట్టాభూమి అసైన్డ్ చేసే ఆవకాశం లేదు.
3. పట్టాభూమి	ఆక్రమణ	ఆక్రమణ చేస్తే కేసవుతుంది.
4. పట్టాభూమి	కౌలు	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టరు, గ్రామ లెక్క-3, 38ఈ సర్టిఫికెట్, (రక్షిత కౌలుదారు సర్టిఫికెట్), పట్టాదారుపాసు పుస్తకం.
5. పట్టాభూమి	కుదువ-తనఖా	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టరు గ్రామ లెక్క-3, పట్టాదారు పాసుపుస్తకం.
6. ప్రభుత్వ భూమి	అసైన్‌మెంట్	గ్రామ లెక్క-1, గ్రామ లెక్క-2, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్ ఎఫ్ఎంబీ లేదా టిప్పన్, (సబ్ డివిజన్ఉన్నప్పుడుమాత్రమే), 1బి రిజిష్టర్, పీపీబీ, టీడీ అసైన్డ్‌మెంట్ రిజిష్టరు, అసైన్డ్ పట్టా.
7. ప్రభుత్వ భూమి	ఆక్రమణ	గ్రామ లెక్క-4సీ, గ్రామ లెక్క-3.
8. ఈనాం భూములు	పట్టాపొందిన ఈనాం భూములు	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్‌ఫారం-1, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, ఓఆర్‌సీ సర్టిఫికెట్, సేత్వార్, ఎఫ్ఎంబీ, టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నపుడు మాత్రమే), పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్.
9. ఈనాం భూములు	పట్టా పొందని ఈనాం భూములు	గ్రామ లెక్క-3, ఈనాం ఫెయిర్ రిజిష్టర్.
10. సీలింగ్ భూములు	వారసత్వం	కుదరదు.
11. సీలింగ్ భూములు	ఆక్రమణ	ప్రభుత్వభూమి ఆక్రమణ పరిధిలోకి వస్తాయి.
12. అటవీ భూములు	2005 డిసెంబర్ 13 ముందు ఆక్రమణ	ఎఫ్ఆర్‌సీ రిజిష్టర్, అటవీ హక్కుల రిజిష్టరు, అటవీ హక్కు పత్రం.
13. అటవీ భూములు	2005 డిసెంబర్ 13 తరువాత ఆక్రమణ	అటవీ చట్టం 1986 ప్రకారం అటవీభూమి ఆక్రమణ నేరం.
14. దేవాదాయ భూములు	కౌలు	ఎండోమెంట్ రిజిష్టర్, గ్రామ లెక్క-3.
15. దేవాదాయ భూములు	కొనుగోలు	ఈ భూముల కొనుగోలు హైకోర్టు అనుమతితో జరగాలి. కొనుగోలు చేశాక ఇవి పట్టా భూములగా మారుతాయి. పట్టా భూముల రిజిష్టరులో ఈ వివరాలు నమోదు చేస్తారు.
16. దేవాదాయ భూములు	ఆక్రమణ	ఆక్రమిస్తే కేసవుతుంది.
17. పట్టాభూమి	వారసత్వం	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, పీపీబీ లేదా టీడీ.
18. పట్టాభూమి	స్త్రీ ధనం-పసుపు కుంకుమ	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, పట్టాదారు పాసుపుస్తకం.
19. పట్టాభూమి	దానం	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, రిజిష్టరు దాన పట్టా, పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్.

మరుగునపడిన మన టీవీ



- కరువైన ప్రచారం
- ఆదరణ లేని పథకం

మర్కుక్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వాటి లాభాలు ప్రజలకు తెలిసేవిధంగా మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన 'మన టీవీలు' నిరుపయోగంగా మారాయి. సాంకేతిక కారణాలతో 'మన టీవీలు' మూలనపడ్డాయి. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో తెలియడం లేదు. దీంతో ప్రభుత్వం ప్రచారం కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన టీవీలు ప్రస్తుతం ప్రచారానికి నమూనాలుగా మారాయి. ఇలా జిల్లాలో 80శాతానికి పైగా మండలాల్లో గోడలకే పరిమితమై ఎటువంటి ఉపయోగం లేకుండా దర్శనమిస్తున్నాయి.

ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాల గురించి అధికారులు ప్రజలకు వివరిస్తూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన 'మన టీవీలు' చిన్నపాటి మరమ్మతు లకు నోచుకోలేక మూలనపడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 46 మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ టీవీలను ప్రభుత్వం రూ.లక్షల ప్రజాధనం వెచ్చించి మూడేళ్ల క్రితం సరఫరా చేసింది. ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రసారాలు జరుగుతున్నా ఇవి మూలన పడిపోవడంతో ఈ కార్యక్రమాలను అధికారులు, సిబ్బంది వీక్షించలేక పోతున్నారు. మండలానికి ఒకటి చొప్పున అందజేసిన టీవీలుప్రస్తుతం గోడలకు వేలాడి దర్శనమిస్తున్నాయి.

అటకెక్కిన టీవీలు

2013-14లో జిల్లావ్యాప్తంగా 46 మండల పరిషత్ కార్యాలయాలకు టీవీలను మంజూరు చేశారు. ఓ ప్రైవేట్ సంస్థద్వారా వీటిని సరఫరా చేశారు. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రస్తుతం కనుమరుగైంది. తొలుత గ్రామీణులకు కొంత ఉపయోగపడినా ఆ తర్వాత అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగమయ్యాయి.

నిర్వహణ గాలికి

టీవీలను అమర్చిన తర్వాత ఇప్పటి వరకు వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో కార్యాలయాల్లో అలంకారప్రాయంగానే మారాయి. పలుచోట్ల అధికా రులు సదరు సంస్థ దృష్టికి తీసుకెళ్లినా స్పం దించడం లేదు. ప్రభుత్వం వైపు నుంచి కూడా వీటిపై దృష్టి సారించకపోవడంతో నిర్వహణ లేకుండా పోయింది.

లక్షలు వృథా

టీవీల కోసం ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. సుమారు 18 నుంచి 20 వేల విలువ గల టీవీని ప్రతి మండలానికి సరఫరా చేశారు. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో రూ. 8.28 లక్షల నుంచి రూ. 9.20లక్షలు ఖర్చు చేశారు. అధికారులకు ఈ మొత్తం తక్కువే అనిపించినా వీటి ప్రయోజనాలను పరిధిలోనికి తీసుకుంటే వీటి విలువ ఎంతో ముఖ్యమైనది.

ప్రయోజనాలు బోలెడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు పథకాలు ప్రజలు తెలుసుకోవడం, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడం, ప్రభుత్వ సంబంధ విషయాలను ఎప్పటికప్పుడు తెలియజేయడం కోసం వీటిని ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ కోసం వీటిని ఉపయోగించేవారు. విద్యా, ఐసీడీఎస్, ఉపాధిహామీ, వైద్య, వ్యవసాయ, ఇతర ప్రభుత్వ పథకాల అమలు, తదితర కార్యక్రమాలు వీటి ద్వారా ప్రసారమవుతాయి. ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం ప్రసారమవుతుంది. పథకాలను మన టీవీద్వారా చూస్తూ సందేహాలను చరవాణి ద్వారా అడిగి నివృత్తి చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది.

సాంకేతిక లోపాలతో వినియోగంలో లేవు
-దిలీప్‌కుమార్, ములుగు మండల అభివృద్ధి అధికారి



సాంకేతిక సమస్యలతో ప్రస్తుతం టీవీలు వినియోగంలో లేవు. మర మ్మతులకు సంబంధించి ఎవరూ ముందుకు రాకపోవడంతో నిరుప యోగంగానే ఉన్నాయి. 'మన టీవీలు' కొన్నిరోజులు బాగానే నడిచాయి. మరమ్మతులకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

నిధులున్నా నిష్ప్రయోజనం

- పీజీ కాలేజీకి స్థలం కేటాయించడంలో అధికారుల జాప్యం
- అద్దె భవనంలోనే తరగతుల నిర్వహణ



అద్దెభవనంలో కొనసాగుతున్న పీజీ కళాశాల

నర్సాపూర్: నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో కొనసాగుతున్న ఉస్మానియా యూని వర్సిటీ పీజీ కాలేజీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా స్థలం కేటాయించడంలో స్థానిక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా పట్టించు కోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నర్సాపూర్ పీజీ కాలేజీలో ఎంబీఏ, ఎంసీజే, ఎంఎస్సీ కెమిస్ట్రీ, ఎంఎస్సీ ఆర్గానిక్ కోర్సులు ఉన్నాయి. కళాశాల రెండు సంవత్సరాల క్రితం మంజూరు కాగా తాత్కాలికంగా అద్దె భవనంలో అరకొర సౌకర్యాల నడుమ కొనసా గుతోంది. స్థలం కేటాయిస్తే వెంటనే భవనం నిర్మించ డానికి యూనివర్సిటీ నుంచి నిధులు కూడా మంజూ రు చేశారు. ఈ కాలేజీ కోసం 20 ఎకరాల స్థలం అవ సరముంది. అయితే 50 ఎకరాల స్థలం కేటాయిస్తే భవిష్యత్తులో మరిన్ని కోర్సులు కూడా మంజూరై ప్రత్యేక యూనివర్సిటీగా ఏర్పాటు చేసే అవకా శముంది. అయితే పీజీ కాలేజీ కోసం స్థలం కేటా యించాలని కాలేజీ తరుపున స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా కాలయాపన చేస్తున్నారే తప్ప స్థలం కేటాయించడంలేదు.

ఆలయభూమి కేటాయించడం సాధ్యమేనా

కళాశాల కోసం నర్సాపూర్-మెదక్ ప్రధాన రోడ్డు పక్కన ఉన్న లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి చెందిన భూమిని కేటాయించడానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం. అయితే ఆలయ భూమిని ఇతర అవసరాలకు కేటాయించడానికి దేవదాయ శాఖ అనుమతివ్వడం సులభం కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కేవలం కాలయాపన కోసం ఆలయ భూమిని కేటాయిస్తున్నామని చెబుతున్నారని చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ భూమిని కళాశాల కోసం కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. ఇంకా కాలయాపన చేస్తే మంజూరయిన నిధులు తిరిగి వెళ్తాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

- నిలిచిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం
- నాలుగు నెలలు గడిచినా పునాదులకే పరిమితం
- తుప్పు పడుతున్న స్టీల్ పునాదుల్లో నిలిచిన వర్షపు నీరు
- ఇసుక లేక పనులు ప్రారంభించడం లేదంటున్న కాంట్రాక్టర్

హుస్నాబాద్: డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం సూచిస్తున్నా హుస్నాబాద్ నగరపంచాయతీలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే పనులు నిలిచిపోయాయనే ఆరోపణలు వస్తు న్నాయి. నిర్మాణం కోసం కొనుగోలు చేసిన స్టీల్ తుప్పుపట్టి పోతున్నది. పునాదుల్లో వర్షపు నీరు నిలిచి పిచ్చిమొక్కలు మొలిచాయి. 2015 సంవత్సరంలో నియోజకవర్గానికి 400 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు కాగా హుస్నాబాద్ నగరపంచాయతీకి 160 ఇళ్లు కేటాయించారు. అప్పటినుంచి నిర్మాణానికి స్థలం లేక పనులు చేపట్టలేదు. తదనంతరం హుస్నా బాద్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో 87 సర్వేనెంబ ర్‌లోని ఏడెకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. 8-2-2017న భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పనులకు శంకుస్థాపన చేశారు. రెండు నెలల అనంతరం ఫోలోమి ఇన్‌ఫ్రా కంపెనీ పనులు చేపట్టింది. జీప్లస్2 పద్ధతిన ఒక ఇంటికి రూ. 5.30ల క్షల చొప్పున అంచనా వ్యయంతో నిర్మాణాలు చేపట్టా రు. కార్మికులకు గుడారాలు వేయించారు. విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించారు. సుమారు వంద టన్నుల స్టీలు, 900 సిమెంట్ బస్తాలు కొనుగోలు చేశారు. పునాదులు కూడా తీశారు. కానీ నెల రోజులకే పనులు నిలిచిపోయాయి. నిర్మాణ స్థలానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మెటీరియల్ తీసుకెళ్లడానికి కూడా వీలు లేకుండా మారింది. ఇసుక కొరతతో పనులు నిలిచిపోయాయని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. క్వారీలనుంచి ఇసుక తీసుకెళ్లడానికి


తుప్పు పట్టి పోతున్న స్టీలు


పునాదుల్లో నిలిచిన నీరు

అనుమతి ఇవ్వలేదు. దగ్గరలోని పొట్లపల్లి, బస్వా పూర్ వాగుల వద్ద ఇసుక ఉన్నా అక్కడినుంచి తీసుకెళ్లడానికి ఆ గ్రామాల ప్రజలు నిరాకరిస్తున్నారు. దీంతో ఇసుక లేక మూడు నెలల నుంచి పనులు నిలిచిపోయాయని కాంట్రాక్టర్ పేర్కొంటున్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు దాదాపు 100 టిప్పర్ల ఇసుక అవసరముంటుందని తెలిపారు. 160 ఇళ్లను తొమ్మిది నెలల్లో పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికే నాలుగు నెలలు గడిచిపోయాయి. హుస్నాబాద్ పట్టణానికి మరో 400 ఇళ్లు మంజూరవుతున్నాయి. అవి కూడా ఇక్కడే నిర్మించనున్నారు. వీటి పనుల్లోనే జాప్యం నెలకొంటే 400ఇళ్లు ఇంకెప్పుడు నిర్మిస్తారన్నది ప్రశ్నా ర్థకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయించేం దుకు కృషి చేయాలని కోరుతున్నారు.

ఐకేపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- వేతనంతో కూడిన ప్రసూతి సెలవులివ్వాలి
- ఆ సంఘం అధ్యక్షురాలు కవిత

సంగారెడ్డి రూరల్: డీఆర్డీఏలో విధులు నిర్వహిస్తున్న సెర్ప్ ఐకేపీ ఉద్యోగులు అకౌంటెంట్లు, ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తమకు కనీస వేతనాలు రూ.18వేలు చెల్లించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి ఆరోగ్య భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేత నంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో శోభన, పద్మ, మహేశ్, కల్పన, మంజుల, స్వరాజ్, లావణ్య, శేఖర్, బాగ్యరాశి తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఐకేపీ ఉద్యోగులు

కల్యాణలక్ష్మి.. షాదీముబారక్‌కు

వయసు గండం!

- ●ప్రభుత్వ పథకాలకు సమస్యగా మారిన వయసు నిర్ధారణ
- ●తప్పుల తడకలుగా ముద్రితమవుతున్న నిరక్షరాస్యుల వయస్సు
- ●మీసేవల్లోనూ నిబంధనలు తప్పకూడదని ఆదేశాలు
- ●ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు



మెదక్ అర్బన్: కల్యాణలక్ష్మి, షాదీ ముబా రక్ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న నిరక్షరాస్యులకు వయసు నిర్ధారణ పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం వల్ల ఓవైపు ఎంతో మేలు జరుగుతున్నా, మరో వైపు బాల్య వివాహాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు జిల్లాలో నిబం ధనల ప్రకారం వయసు నిర్ధారణ జరగాలని అధికారులు ఆదేశించారు. దీంతో మీసేవ కేంద్రాలో వయసు నిర్ధారణ చేసేందుకు వెనుకాడుతున్నారు. ఫలితంగా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వ్యక్తులను బట్టి వయసు నిర్ధారణ సర్టిఫికెట్లను ప్రభుత్వ వైద్యులు జారీ చేసేవారు. కచ్చితమైన ఆధారాలు ఉంటే తప్ప వయసు నిర్ధారణ చేయకూడదని నిబంధన ఉండడంతో లబ్ధిదారులు ఏం చేయలేకపోతున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో భాగంగా ప్రభుత్వ ఆర్థిక సాయం పొందేందుకు దరఖాస్తు చేసుకునే చాలామంది లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఆధార్‌కార్డు ఆధారంగా ప్రభుత్వ పథకాల నుంచి లబ్ధి పొందేవారు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్‌కార్డులు జారీ చేసే ఏజెన్సీ నిర్వాహకులు కార్డులో ఇష్టమొచ్చిన రీతిలో నిరక్షరాస్యుల వయసు ను ముద్రించడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆసరా పథకంలో పింఛన్ల కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ చాలా మంది ఆధార్‌లో తప్పుడు వయసు వల్ల పింఛన్లు మంజూరు కావడం లేదు. జిల్లా అధికార యంత్రాంగం కల్యాణలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని వారు కోరుతున్నారు.

ఆధార్‌కార్డు ఉంటే సరిపోతుంది - మెంచు నగేష్, ఆర్డీవో

కల్యాణలక్ష్మి పథకంలో ఆర్థికసాయం పొందాలనుకునే వధువుల వయసు 18ఏళ్లు నిండి ఉండాలి. కొందరు వధువులకు సంబంధించి ఆధార్‌కార్డులో వయసు తక్కువగా ఉంటే వారి దరఖాస్తులను తిరస్కరిస్తున్నాం. ఆధార్‌లో తప్పులుంటే నిబంధనల ప్రకారం సరిచేసుకోవాలి.

వచ్చేనెల 5 వరకు వందశాతం మరుగుదొడ్లను నిర్మించాలి

- ●ఒకే రోజు లక్ష మొక్కలు నాటేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలి
- ● డీఆర్డీవో సీతారామారావు


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న సీతారామారావు

అల్లాదుర్గం : సంపూర్ణ పారిశుధ్య నిర్వహణలో భాగంగా సెప్టెంబరు 5 వరకు వందశాతం మరుగుదొడ్లను నిర్మించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, అల్లాదుర్గం మండల ప్రత్యేక అధికారి సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పారిశుధ్యం లోపించకుండా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మా ణాలను వేగవంతం చేయాలని సూచించారు. లక్ష్యం పూర్తి కాని గ్రామాల్లో వీటికి సంబంధించిన పూర్తి వివరాలను అందజేయాలన్నారు. లబ్ధిదారులకు స్థలం లేకపోవటమా? ఆ కుటుంబాలు గ్రామంలో లేక వలసలు వెళ్లి పట్టణాల్లో ఉన్నారా? ఆ వివరాలను సేకరించి అందజేయాలన్నారు. వానలు కురుస్తున్నందున హరితహారం మరింత వేగవంత చేయాలని సూచించారు. ఈ నెలాఖరులో మండలంలోని ఆయా గ్రామాల్లో ఒకే రోజు లక్ష మొక్కలను నాటేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో విద్యాసాగర్, టీసీహెచ్ సంతోష్, ఈజీఎస్ ఇన్‌చార్జ్ ఏపీవో సురేందర్, ఆయా శాఖల అధికారులు భగవాన్‌రెడ్డి, చంద్రశేఖర్, నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేరుకే సమీకృత హాస్టల్!

- ●400 మంది బాలురకోసం నిర్మించిన అధునాతన భారీ భవనం ఇది!
- ● నాలుగో వంతే సీట్ల భర్తీ
- ● ఆరేళ్లుగా ఇదే వరుస
- ● భర్తీ చేసేందుకు చొరవ చూపని అధికారులు
- ● విద్యార్థుల్లేక వెలవెలబోతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహం


తూప్రాన్‌లోని సమీకృత వసతి గృహం

తూప్రాన్: ఒకప్పుడు హాస్టల్‌లో సీటు సాధించాలంటే గగనమే అయ్యేది. దరఖాస్తు చేసుకున్న తర్వాత కూడా సీటు కోసం పడిగాపులు పడాల్సి వచ్చేది. కానీ ఇక్కడ ఈ హాస్టల్‌లో పరిస్థితి మరోలా ఉంది. విద్యార్థుల దరఖాస్తు సంగతి దేవుడెరుగు. హాస్టల్‌లో చేరేందుకు విద్యార్థులే లేరు. ఇలా ఆరేళ్లుగా అరకొర విద్యార్థులతో వసతిగృహం కొనసాగుతోంది. ఇది ప్రభుత్వం అధునాతన వసతులతో నిర్మించిన 'సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహం'. ఇదెక్కడో మారుమూల ప్రాంతంలో లేదు. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ పట్టణంలో ఉంది. 2009లో తూప్రాన్‌లో అధునాతన వసతులతో విద్యార్థులకు వసతి గృహం నిర్మించేందుకు సర్కారు నిర్ణయించింది. సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహం' మంజూరు చేస్తూ నిర్మాణానికి రూ.1.68 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో 400 మంది విద్యార్థులకు వసతి కల్పించేందుకు అధునాతన వసతులతో భారీ భవనం నిర్మించారు. ఇందులో తూప్రాన్ పట్టణంలోని ఎస్సీ, బీసీ హాస్టళ్లతో పాటుగా, చేగుంట మండలంలోని చందాయిపేట, వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టళ్లను కలిపేశారు. 2011-12లో నిర్మాణమైన ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో ప్రారంభమైన ఏడాది నాలుగు (తూప్రాన్, వెల్దుర్తి, చందాయిపేట) హాస్టళ్లలో చదువుతున్న 398 మందికి వసతి కల్పించారు. ఆ యేడాదే పూర్తిస్థాయిలో విద్యార్థులు వసతి పొందగా, 2012-13లో ఒక్కసారిగా 295 మందికి పడిపోగా, ఆ తర్వాత 2013-14లో 225 మందికి, 2014-15లో 162 మందికి, 2015-16లో 150 మందికి, 2016-17లో 142 మందికి పడిపోయింది. ప్రస్తుత యేడాది మరింత తగ్గిపోయి కేవలం 124 మంది చేరగా, 100 మంది హాజరవుతున్నారు. ఇప్పటి వరకు సమీకృత వసతి గృహంలో నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన గిరిజన విద్యార్థుల సంఖ్యే 50 శాతం ఉంటుంది. అధునాతన వసతులతో భవన నిర్మాణం చేపట్టిన విద్యార్థుల సంఖ్య లేక సమీకృత వసతి గృహం వెలవెలబోతుంది. భవనంలో 12 గదులుండగా, పై అంతస్థులో ఉన్న 4 గదుల తాళాలే తీయడంలేదు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన సమీకృత వసతి గృహానికి విద్యార్థుల చేరిక ఎంతో అవసరముంది. ఇప్పటికైనా ఎస్సీ సంక్షేమశాఖ అధికారులు విద్యార్థుల చేరికపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని చెప్పొచ్చు. ఇదిలా ఉండగా సమీకృత వసతి గృహంలో నాలుగు హాస్టళ్లను కలపడంతోపాటు ఆయా హాస్టళ్లలో పనిచేస్తున్న వార్డెన్లను సమీకృత వసతి గృహానికే కేటాయించారు. నాలుగు హాస్టళ్లను కలిపేనాటికి ముగ్గురు వార్డెన్లు పనిచేస్తుండగా, సమీకృత వసతి గృహానికి కేటాయించారు. ఇందులో ఒకరు ఆగస్టు 2016లో, ఏప్రిల్ 2017లో మరొకరు రిటైరయ్యారు. ప్రస్తుతం ప్రవీన్‌కుమార్ ఒకరే వార్డెన్‌గా పనిచేస్తున్నాడు. విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో వార్డెన్లను ఏర్పాటు చేయకుండా ఒకరితోనే నిర్వహిస్తున్నారు. తూప్రాన్ పట్టణానికి సమీకృత వసతి గృహం దూరంగా ఉండటంతో ప్రైమరీ విద్యార్థులు వసతి గృహం దరిదాపుల్లోకే రావడంలేదు. మూడో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు వసతి కల్పించడానికి నిర్దేశించిన ఈ సమీకృత వసతి గృహంపై అధికారులు శీతకన్ను పెట్టినట్లున్నారు. గత యేడాది తూప్రాన్‌ను రెవెన్యూ డివిజన్‌గా చేయడంతో తూప్రాన్‌కు సహాయ సాంఘీక సంక్షేమశాఖ అధికారి కార్యాలయం మంజూరు చేశారు. దీంతో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో ఇదే భవనంలో ఓ గదిలో ఏర్పాటు చేశారు. మోడల్ స్కూల్, కేజీ టు పీజీగా మార్చేస్తే కొంత ఉపయోగం ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

అధ్యాపకుడికి దాశరథి అవార్డు

- ● డా.దాశరథి రంగాచార్య సాహిత్య పురస్కారానికి ఎంపికైన జయప్రకాశ్
- ● 24న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పురస్కారం

రేగోడు : సుప్రసిద్ధ రచయిత డాక్టర్ దాశరథి రంగాచార్య స్మారక పురస్కారం రేగోడు మోడల్ పాఠ శాల అధ్యాపకుడు డాక్టర్ వి. జయప్రకాశ్‌కు దక్కింది. ఈనెల 24న హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పురస్కారాన్ని అందిం చనున్నారు. తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి జయప్రకాశ్‌కు పురస్కారం అందించనున్నట్లు అహ్వాన పత్రం అందించారు. దాశరథి రంగాచార్య రచనలపై పీహెచ్‌డీ చేసి సమ ర్పించిన జయప్రకాశ్‌కు పురస్కారం దక్కడం గొప్ప విషయమని అధ్యాపకులు, స్నేహితులు తెలిపారు.

'దాశరథి నవలీలలు'తో పరిచయం

సామాన్య కుటుంబంలో జన్మించిన డాక్టర్ జయప్రకాశ్ మహబూబ్‌నగర్ జిల్లా నేటి నాగర్ కర్నూల్ జిల్లాలోని పెద్ద కొత్తపల్లి మండలం దేవుని తిర్మలాపురం గ్రామం. తల్లి దండ్రులు అలివేలు, వేణు గోపాల్. ప్రాథమిక విద్యను జిల్లాలోనే అభ్యసిం చారు. హైదరాబాద్‌లో తెలుగు పండిత్, శిక్షణ పూర్తి చేసి దాశరథి రంగాచార్య సాహిత్య జీవితా ప్రస్థానం వ్యాసాన్ని సమర్పించి ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా సాధించారు. తర్వాత దాశరథి నవలీలలు పరిచయంతో పాటు తొమ్మిది నవలలు రాశారు. జయప్రకాశ్ విశాలాంధ్ర ప్రచురణాలయం తర్వాత ఆంధ్రప్రభ, టీవీ 5, వనిత టీవీల్లో పని చేశారు.


డాక్టర్ దాశరథి రంగాచార్యతో జయప్రకాశ్ (ఫైల్)

'జిల్లా కేంద్రంలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలి'

మెదక్ అర్బన్: మెదక్ జిల్లా కేంద్రంలో పీఎఫ్, ఈఎస్ఐ, డీఈఎల్ఎల్ కార్యాలయాలతో పాటు వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని, ఈ నెల 28న జిల్లా కేంద్రంలో ధర్నాను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర నాయకుడు మల్లేషం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లాలో చేగుంట, చిన్నశంకరంపేట, తూప్రాన్, శివ్వంపేట, వెల్దుర్తి మండలాల్లో వందల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నాయని అన్నారు.

కేజీబీవీలో డీఈవో తనిఖీ

- ● బోధన, భోజనంపై సంతృప్తి వ్యక్తంచేసిన విజయకుమారి

కంది: కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని బోధనా విధానాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వివిధ సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు కలెక్టర్ బహుకరించిన టీవీని ఆమె ప్రారంభించారు. అలాగే విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను కూడా బహుకరించారు. అనంతరం డీఈవో విజయకుమారి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. టీవీని బహుకరించిన కలెక్టర్‌కు విద్యార్థులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కస్తూర్బా విద్యాలయం ప్రత్యేక అధికారి కవిత, సిబ్బంది అలియా సుల్తానా, మంజులావాణి, యాస్మిన్‌ఫాతిమా, రఫియా సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలకు అంతరాయం రానీయం

- ●స్పీడ్‌పోస్టులు, బట్వాడాకు ఏర్పాట్లు చేశాం : పోస్టల్ సూపరింటెండెంట్ రాజశేఖర్‌రెడ్డి



మెదక్ అర్బన్: గ్రామీణ డాక్ సేవకులు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న నేపథ్యంలో తపాలా సేవలకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు మెదక్ పోస్టల్ సూపరింటెండెంట్ రాజశేఖర్‌రెడ్డి తెలి పారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఖాతాదారులు, ప్రజల తమ గుర్తింపు కార్డులను చూపించి వారి పిన్ కోర్డు ఉన్న సబ్‌పోస్టాఫీస్‌ల ద్వారా వచ్చే రిజిస్టర్ పోస్టులు, స్పీడ్ పోస్టులు బట్వాడా పొందేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. తపాలా శాఖలో ఎస్‌బీ, ఆర్‌డీ, టీడీ, ఎస్ఎస్‌వైకి సంబంధించిన లావాదేవీలు అన్ని ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. ఏ గ్రామంలో ఉన్న ఖాతాదారులైన వారి సమీపంలోని సబ్ పోస్టాఫీస్, హెడ్ పోస్టాఫీస్‌లో ఖాతాల్లో సొమ్మును జమ చేయడం, డ్రా చేసుకోవడం వంటి లావాదేవీలు కొనసాగించు కోవచ్చు. లావాదేవీల విషయంలో ఏవైనా అసౌకర్యాలు కలిగితే 08452-221386, 221349 నంబర్లకు సంప్రదించాలన్నారు.

టీఆర్ఎస్ నేతలే బినామీ కాంట్రాక్టర్లు

- 'మిషన్ కాకతీయ'లో నాసిరకం పనులు
- జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అమరసేనారెడ్డి



మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అమరసేనారెడ్డి

నిజాంపేట: టీఆర్ఎస్ నాయకులే బినామీ కాంట్రాక్టర్ల పేరుతో మెదక్ నియోజకవర్గంలో మిషన్‌కాకతీయ పనుల్లో టెండర్లు వేశారని జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అమరసేనారెడ్డి ఆరోపించారు. చెరువుకు ఒకే టెండర్ వేసే విధంగా ఇతర కాంట్రాక్టర్లను బెదిరించారని అలాగే నాణ్యత లేని పనులు నిర్వహించారని ఆయన మండిపడ్డారు. మిషన్ కాకతీయలోని పూడిక పనులు కేవలం టీఆర్ఎస్ నాయకులు మాత్రమే చేస్తున్నారన్నారు. జిల్లాకు చెందిన ఓ అగ్రనేత మిషన్ కాకతీయ పనుల్లో అధిక శాతంలో బినామీ కాంట్రాక్టర్ల పేరుతో చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై త్వరలో కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గాండ్ల విఠల్, నాయకులు శివలింగం, రాజ్యం, సిద్దాగౌడ్ పాల్గొన్నారు.

జిల్లాలో జాగృతి సంస్థ పటిష్టానికి కృషి చేస్తాం : రాజేశ్వరి



పెద్దశంకరంపేటలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి

పెద్దశంకరంపేట : మెదక్ జిల్లాలో జాగృతి సంస్థ మహిళా విభాగం పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తామని మెదక్ జిల్లా జాగృతి మహిళా విభాగం అధ్యక్షురాలు రాజేశ్వరి అన్నారు. సోమవారం పెద్దశంకరంపేట మండల జాగృతి కన్వీనర్‌గా సుజాతకు నియామక పత్రం అందించారు. త్వరలో జిల్లాలోని అన్ని మండలాల్లో మహిళ విభాగం కమిటీలను వేస్తామన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పలు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పేట మండల కన్వీనర్ సుజాత బాధ్యులు మౌనిక, గంగమణి, సుశీల, సరళ, పుష్పమ్మ, రమ, స్వరూప, అనిత, తదితరులు పాల్గొన్నారు.

దీన్ దయాల్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: రవీందర్‌రెడ్డి



పెద్దశంకరంపేటలో మాట్లాడుతున్న ఏడీ రవీందర్‌రెడ్డి

పెద్దశంకరంపేట : ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన విద్యుత్ శాఖ లోని దీన్ దయాల్ పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాపన్న పేట డివిజన్ విద్యుత్ శాఖ ఏడీ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం పేట విద్యుత్ శాఖ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డున్న వారందరికి రూ.125కే విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పాత బకాయిలుంటే నూతన కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ప్రజలకు ఈ పథకం వల్ల కలిగే లాభాలు వివరించాలన్నారు. ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం వల్ల ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే దిశగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. సమావేశంలో సిబ్బంది ఎల్లయ్య, లింగం స్వామి, తదితరులున్నారు.

ఫలితమివ్వని 'ప్రజావాణి'!

- మొక్కుబడిగా మారిన గ్రీవెన్స్
- రూపు మారినా అర్జీదారుల రాత మారలేదు
- సమస్యల పరిష్కారంపై పర్యవేక్షణ కరువు
- జిల్లా స్థాయిలో సమీక్షలు లేవు
- దరఖాస్తుదారులకు తప్పని తిప్పలు



తూప్రాన్ ప్రజావాణిలో వినతిపత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్ భారతిహోళికేరి (ఫైల్)

ఆంధ్రజ్యోతి, మెదక్: సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి నిర్వహణ రూపు మారినా.. అర్జీదారుల రాత మాత్రం మారడం లేదు. ఏ మండలం నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. వాటిలో పరిష్కారానికి నోచుకోని ఆర్జీలెన్ని.. అనే లెక్కలు జిల్లా యంత్రాంగం వద్ద లేవు. మొక్కుబడిగా కార్యక్రమాన్ని నిర్వహించడమే తప్ప జిల్లా స్థాయిలో సమీక్షించే వారు లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఇచ్చిన వినతులను ఆన్‌లైన్ చేయకపోవడం, దరఖాస్తు పరిష్కార ప్రక్రియ పురోగతి ఏ దశలో ఉందనే కనీస సమాచారం కూడా ఆర్జీదారులకు లేకపోవడం మరింత ఇబ్బందికరంగా మారింది. అమలులో తలెత్తుతున్న ఇబ్బందులు, లోటుపాట్లను గుర్తించి సరిచేస్తేనే కార్యక్రమానికి సార్థకత చేకూరుతుంది.

జిల్లా కేంద్రం నుంచి మండలాలకు

గతంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోనే ప్రజావాణి (గ్రీవెన్స్) నిర్వహించేవారు. పని దినాల్లో ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగేది. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సహా జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖాధిపతులు కార్యక్రమానికి హాజరయ్యేవారు. జిల్లా నలు మూలల నుంచి వచ్చే ప్రజలు ఇచ్చే వినతులను స్వీకరించి ఆయా శాఖల అధికారులతో అక్కడే మాట్లాడి అప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేసేవారు. ఉమ్మడి జిల్లా నుంచి ఇదే సంప్రదాయం కొనసాగింది. మారుమూల ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి కలెక్టరేట్‌కు రావడం, ఇచ్చే వినతుల్లో 90 శాతం ఆయా మండల స్థాయికి సంబంధించినవే ఉండటం, సత్వరమే ఆర్జీలు పరిష్కారం అయ్యేందుకు కార్యక్రమ నిర్వహణ తీరు మార్చారు. గత జులై 24 నుంచి మండలాల్లోనే ప్రజావాణి జరపాలని కలెక్టర్ భారతిహోళికేరి నిర్ణయించారు. ప్రతి వారం ఏదో ఒక మండలంలో జరిగే గ్రీవెన్స్‌కు కలెక్టర్, జేసీ సహా ఆయా మండలాల ప్రత్యేకాధికారులు పాల్గొంటున్నారు. మండలాల్లోనే వినతులు తీసుకోవడం వల్ల ఆర్జీదారులకు ప్రయాణ తిప్పలు తప్పాయి.

జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కరువు

గత జులై 24 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో నాలుగు వారాలు మండలాల్లో ప్రజావాణి నిర్వహించారు. ఎక్కడికక్కడ వినతిపత్రాలు స్వీకరించడం, ఆయా శాఖల అధికారులు పరిశీలించడం, ప్రత్యేకాధికారులు కూడా పాల్గొనడం జరుగుతోంది. అంతవరకు బాగానే ఉన్నా ప్రజావాణి రూపు మారిన తర్వాత జిల్లా వ్యాప్తంగా ఎన్ని ఆర్జీలు వచ్చాయి. వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయన్న లెక్కలు జిల్లా అధికారుల వద్ద లేవు. శాఖలు, మండలాలు, గ్రామాల వారీగా ఎన్ని పెండింగ్ ఉన్నాయి, ఏ స్థాయిలో ఉన్నాయన్న స్పష్టమైన వివరాలు లేవు. వినతులు తీసుకోవడం వరకే పరిమితమవుతోంది. ఏఏ మండలంలో కార్యక్రమం ఎలా సాగుతుందోనన్న విషయంపై జిల్లా స్థాయిలో సమీక్ష జరగడం లేదు. వెనుకబడిన శాఖలు, మండలాలపై ఆరా తీయడం, అందుకు కారణాలు అన్వేషించి తగు ఆదేశాలివ్వడం చేయాలి. కానీ అలా జరగడం లేదు. ప్రత్యేకాధికారులు పాల్గొనడం మొక్కుబడిగా తయారైంది. ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి పర్యవేక్షణ పెరిగితే అధికారులు చురుగ్గా వినతుల పరిష్కారంపై దృష్టి పెడతారు. జిల్లాస్థాయి నుంచి అడిగే వారు లేరన్న నిర్లక్ష్యం క్షేత్రస్థాయిలో కనిపిస్తోంది. కలెక్టరేట్‌లో కార్యక్రమాన్ని రద్దు చేసినప్పటి నుంచి పరిష్కార విభాగం ఈ అంశాన్ని పట్టించుకోవడం లేదు. మండలాల్లో వచ్చిన ఆర్జీలు, పరిష్కారం ఎన్ని అనే విషయాన్ని కలెక్టరేట్ అధికారులనడిగితే తమ వద్ద వివరాలు లేవని చెబుతున్నారు. ఆర్డీవోల వద్ద ఉంటాయని సమాధానం ఇస్తున్నారు. 'తాము ఓ మండలానికి ప్రత్యేకాధికారి అయినపుడు ఆ మండలం వరకే తమ వద్ద సమాచారం ఉంటుంది తప్ప, డివిజన్‌లో మిగిలిన వాటి సంగతి మాకు ఎలా తెలుస్తుందంటూ' ఆర్డీవోలు బదులిస్తున్నారు.

ఆన్‌లైన్ లేదు.. మెసేజ్ రాదు

జిల్లా కేంద్రంలో ప్రజావాణి జరిగినప్పుడు ప్రతి ఆర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసే ఏర్పాటు ఉండేది. శాఖల వారీగా దరఖాస్తులను అప్‌లోడ్ చేసి పంపేవారు. వాటిని ఆయా శాఖల అధికారులు పరిష్కారమయిన మేరకు ఎప్పటికప్పుడు తిరిగి ఆన్‌లైన్‌లో కలెక్టర్‌కు వివరాలు పంపేవారు. దీని వల్ల ప్రభుత్వ విభాగాలు, మండలాల వారీగా స్పష్టమైన వివరాలు అందుబాటులో ఉండేవి. జిల్లా కేంద్రం నుంచి మండలాలకు గ్రీవెన్స్ మార్చిన తర్వాత ఈ తరహా ప్రక్రియ మూలనపడింది. ఆన్‌లైన్ చేయడం మానేశారు. ఇక శాఖల వారీగా అయితే ఆ ఊసే లేదు. ఉమ్మడిజిల్లాలో గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఆర్జీ ఇచ్చిన వ్యక్తి ఫోన్‌కు మెసేజ్ పంపేవారు. ఆ సమస్య పరిష్కారం అయినట్లు సమాచారం ఇచ్చేవారు. కాని ప్రత్యేక జిల్లా ఆవిర్భావం నుంచి మెసేజ్ పంపడం నిలిచిపోయింది. మండలాల్లో నిర్వహిస్తున్నప్పటికీ మ్యాన్‌వల్ గానే రసీదు ఇస్తున్నారు. తమ ఆర్జీ పరి ష్కార ప్రక్రియలో ఏ స్థాయిలో ఉందోనన్న కనీస సమాచారం దరఖాస్తుదారులకు తెలియడం లేదు. దాంతో ప్రతివారం అధికారుల చుట్టూ ప్రదిక్షణలు చేయక తప్పడం లేదు. ఎన్నో కష్టనష్టాలు పడి జిల్లా కేంద్రం వరకు రావాల్సిన ఇబ్బందులను తప్పించాలన్న ఆలోచన మంచిదే ఐనా ఆచరణలో మాత్రం బాలారిష్టాలు దాటడం లేదు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు వాటిపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. అదీగాక ఓ వైపు మండలాల్లో ప్రజావాణి జరుగుతుందన్న దానిపై సరైన ప్రచారం లేకపోవడంతో చాలా మంది వివిధ మండలాల నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్‌కు తరలివస్తున్నారు. కలెక్టర్ లేరన్న విషయం తెలుసుకుని నిరాశగా వెనుదిరుగుతున్నారు.

ఐదేళ్లుగా తిరుగుతున్నా..

- దుర్గయ్య, రైతు, కౌడిపల్లి మండలం



రాజ్‌పేటలో నాకు 3.05 ఎకరాల భూమి ఉండగా అందులో ఎకరం అమ్మాను. అమ్మిన ఎకరంతో పాటు మిగిలిన రెండెకరాలు వేరే వ్యక్తుల పేర్ల మీదకు రికార్డుల్లో మార్చేశారు. న్యాయం చేయాలంటూ ఐదు సంవత్సరాల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా. కలెక్టరేట్‌కు వెళితే మండలానికి వెళ్లమని చెప్తారు. తహసీల్దార్ దగ్గరికెళితే పట్టించు కుంటలేదు.

వివరాలు తీసుకుంటున్నాం

- రామానుజాచార్యులు, డీఆర్వో

మండలాల్లో ప్రజావాణి అర్జీలకు సంబంధించి ఇప్పుడిప్పుడే వివరాలు తీసుకుంటున్నాం. అయితే ఆన్ లైన్ మాత్రం జరగడంలేదు. కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ జరిగినపుడు మాత్రం చేశాం. దరఖాస్తులు సత్వరమే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షుడిగా మహేందర్‌రెడ్డి

తూప్రాన్: మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణానికి చెందిన నాయకుడు మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాంరెడ్డి నియామకపు పత్రాన్ని మహేందర్‌రెడ్డికి అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు చేపట్టిన మహేందర్‌రెడ్డి సేవాదళ్ ఉమ్మడి మెదక్‌జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. సిద్దిపేట జిల్లా నాచారంగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్‌గా పనిచేశారు. మహేందర్‌రెడ్డికి మాజీ మంత్రి సునీతారెడ్డి అభినందనలు తెలిపారు.



మహేందర్‌రెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాంరెడ్డి

సినిమాలు

నర్సాపూర్
సాయి — జయ జానకీనాయక
శ్రీనివాస — నేనేరాజు నేనే మంత్రి

రామాయంపేట
సంతోష్ — నక్షత్రం
సాయిరామ్ — ఫిదా

పెద్దశంకరంపేట
లక్ష్మి — జయ జానకీనాయక

మెదక్
సినీమ్యాక్స్ — ఫిదా
గంగినేని — నేనేరాజు నేనే మంత్రి
సాగర్ — లై

రుణం ఇవ్వండి సారూ : గొర్ల కాపర్ల వేడుకోలు

● ఉన్నతాధికారులు ఇవ్వొద్దన్నారు : బ్రాంచి మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి

చిన్నశంకరంపేట: రెండు నెలలు గడిచినా గొర్ల రుణం రావడంలేదని, ఇవ్వండి సారు అంటూ గొర్లకాపర్లు, యాదవ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండలకేంద్రంలోని సహకార బ్యాంకుమేనేజర్ వేణుగోపాల్‌రెడ్డితో మిర్జపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున, రేణుక ఎల్లమ్మ, రాజలింగం గ్రూపుసభ్యులు రుణం మంజూరు కోసం మేనేజర్‌తో విన్నవించుకున్నారు. ఇటీవల ధర్పల్లిలో గొర్లకాపర్ల సంఘం సభ్యులతో జరిగిన సమావేశంలో ప్రభుత్వ బ్యాంకులకు ధీటుగా మేముసైతం రుణాలు అందిస్తా మని, ఐదుగురు వ్యక్తులతో ఓ గ్రూపు ఏర్పాటుచేసి రూ.11 వేలు డిపాజిట్ చేస్తే లక్ష రూపాయ లు(గొర్రెలకు) రుణం అందిస్తామనడంతో మర్జిపల్లికి చెందిన 15మంది మూడుగ్రూపులుగా ఏర్పడి డిపాజిట్ చేశామన్నారు. ప్రస్తుతం రుణం ఇవ్వలేమని, డిపాజిట్ డబ్బు తీసుకెళ్లాలని తెలపడం బాధాకరమని వాపోయారు. ఈ విషయంపై మేనేజర్ మాట్లాడుతూ జూలై 18న మాశాఖ ఉన్నతాధికారులు ఇటువంటి రుణాలు ఇవ్వడం నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడంతో తాము ఇవ్వడం లేదన్నారు. రుణం తీసు కున్న లబ్ధిదారులు బోగస్ అని, వారిపై విచారణ జరుగుతున్నందునే లోన్ మంజూరుని తాత్కాలికంగా నిలిపివేశామని తె లిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇలాంటి రుణాలు ఎక్కడా ఇవ్వడంలేదన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేస్తే రుణాలివ్వడం ప్రారంభిస్తాం. దీంతో గొర్లకాపర్లు, యాదవసంఘం నాయకులు ముల్కల రాములు, ముత్యాలు, చెరుకూరి బాలుతో పాటు తదితరులు వెనుదిరిగారు.


కోఆపరేటీవ్ బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడుతున్న గొర్ల కాపర్లు


మాట్లాడుతున్న పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

● మార్కండేయ ఆలయాన్ని సందర్శించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

రామాయంపేట: పద్మశాలీల్లో రాజకీయ చైతన్యం అవసరమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోశిక యాదగిరి అన్నారు. భవిష్యత్తులో మరింతగా ఎదగాల్సిందిగా ఆయన ఆకాంక్షించారు. పట్టణంలో నూతనంగా నిర్మితమైన భక్తమార్కండేయ ఆలయాన్ని సందర్శించిన మీదట మాట్లాడుతూ ఎన్నో కష్టాలకోర్చి చక్కటి ఆలయాన్ని నిర్మించడం గొప్ప విషయమన్నారు. జిల్లాలోనే ఇంతచక్కటి దేవాలయాన్ని నిర్మించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పేర్ల పురుషోత్తం మాట్లాడుతూ వచ్చే స్థానికసంస్థల ఎన్నికల నాటికి చైతన్యవంతులై పదవులకు పోటీ చేయాల్సిందిగా కోరారు. కాగా ఆలయానికి విచ్చేసిన నాయకులను దేవస్థాన కమిటీ ఘనంగా సన్మానించింది.

18ఏళ్లలోపు పిల్లలు వినాయకులను పెట్టొద్దు

● పీస్‌కమిటీ సమావేశంలో సీఐ వెంకట్‌రెడ్డి


మాట్లాడుతున్న సీఐ వెంకట్‌రెడ్డి

రామాయంపేట: 18ఏళ్లు నిండని పిల్లలు గణేష్ నవరాత్రోత్సవాలు ఏర్పాటు చేయొద్దని రామాయంపేట సీఐ వెంకట్‌రెడ్డి సూచించారు. మండపాల ఏర్పాటు ఇబ్బందులతో కూడుకొని ఉంటుంది కనుక పిల్లలు దూరంగా ఉండాలన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం పీస్కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు హాజరుకాగా సీఐ మాట్లాడుతూ మండపాల వద్ద సౌండ్ సిస్టం, మైక్ ఏర్పాటుకు తమవద్దే అనుమతి పొందాల్సిందిగా సూచించారు. ఎస్ఐ నాగార్జునగౌడ్ మాట్లాడుతూ ప్రతిమండపం వద్ద కరెంటు సరఫరా కోసం ట్రాన్స్‌కో వారి అనుమతి తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీహరి రాజు, ట్రాన్స్‌కో ఏఈ, ఉపసర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డితో పాటు మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రజావాణిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

● ప్రత్యేకాధికారి పరశురాం

మెదక్ అర్బన్: ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ప్రజావాణి ఎంతో దోహదపడుతుందని ప్రత్యేకాధికారి పరశురాం పేర్కొన్నారు. సోమవారం మెదక్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాదగిరితో కలిసి వివిధశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. వివిధ సమస్యలపై ఏడు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు రెబల్‌సన్, శివాజీ, శ్రీహరిగౌడ్, పౌల్ తదితరులు పాల్గొన్నారు.


వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న పరశురాం

రేపు ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ

● జిల్లా విద్యాశాఖాధికారి సరోజినీదేవి

మెదక్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు కంటి పరీక్షలు చేయించడానికి మండల విద్యాధికారులచే ఎంపిక చేయబడిన ఉపాధ్యాయులు ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లా విద్యాశాఖాధికారి సరోజినిదేవి ఓ ప్రకటనలో తెలిపారు. 23న బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మెదక్ డివిజన్ ఉపాధ్యాయులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, తూప్రాన్, నర్సాపూర్ డివిజన్ వారికి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు కంటి వైద్యులచే శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రానున్నట్లు తెలిపారు.

కొప్పోలు ఆలయంలో ప్రత్యేక పూజలు

పెద్దశంకరంపేట: ప్రముఖ శైవక్షేత్రమైన పెద్దశంకరంపేట మండలపరిధిలోని కొప్పోలు ఉమాసంగమేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సమీప కోనేటిలో పవిత్రస్నాన మాచరించి వేదబ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో స్వామివారికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పద్మబాపురాజు బాధ్యులు రాయిని విఠల్, గాండ్ల సంగమేశ్వర్, ఆలయ పూజారి సంగప్ప, ఆయా రైస్‌మిల్‌ల బాధ్యులు దాదిగారి గంగాధర్, రాగం సంగయ్య, సిద్దు, కందుకూరి రవీందర్, ఎర్రం పరమేశ్వర్, కె. నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన వీరభద్రస్వామి ఆలయం

అల్లాదుర్గం : అల్లాదుర్గంలోని వీరభద్ర ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఈ ఆలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న సప్తభజన సోమవారం ముగిసింది.ఈ సందర్భంగా ఆలయంలో మహ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

'సకాలంలో సమస్యల పరిష్కారం'

చిన్నశంకరంపేట: సకాలంలో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. 18 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయన్నారు. ముఖ్యంగా గవ్వలపల్లి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించారు. కానీ నేటికీ వాటిని చూపించలేదని కొర్విపల్లి గ్రామానికి చెందిన రాంచంద్రం, దేవయ్యలు ఫిర్యాదులో పేర్కొన్నారు. మడూర్ పంచాయతీ చెన్నయిపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీటితో పాటు మరో 16 వివిధ సమస్యలతో వినతులు వచ్చాయని, వాటిని సంబంధితశాఖ అధికారులు పరిశీలించి సకాలంలో సమస్యలు పరిష్కరించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీవో బాల, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు : దేమె యాదగిరి

రామాయంపేట: మెరిట్ విద్యార్థులకు మున్నూరుకాపు సంఘ పక్షాన ప్రతిభాపురస్కారాలు అం దజేస్తున్నట్లు ఆ సంఘం రామాయంపేట మండలా ధ్యక్షుడు దేమె యాదగిరి తెలిపారు. సోమవారం నాడా యన విలేకరులతో మాట్లా డుతూ 2016-17సంవత్స రంలో చదువు పూర్తైన ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వీటిని ఇవ్వనున్నామన్నారు. కాగా సెప్టెంబర్ 10వ తేదీ లోపు అర్హతా సర్టిఫికెట్లతో కూడిన దరఖాస్తులు అందజేయాల్సి ఉందన్నారు. ఇందుకు కావాల్సిన దరఖాస్తు ఫారాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని దేమె యాదగిరి పేర్కొన్నారు. అయితే ప్రతి విద్యా సంవత్సం ంలో మెరిట్ విద్యార్థులకు రాష్ట్ర మున్నూరుకాపుసంఘ పక్షాన వీటిని ఇస్తున్నామన్నారు. ఈసారి హైద్రాబాద్‌లోని కాచిగూడ సంఘ భవనంలో ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.


మాట్లాడుతున్న దేమె యాదగిరి

'శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి'

చిన్నశంకరంపేట: శాంతి యుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని రామాయంపేట సీఐ వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతి భద్రతలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు తావు లేకుండా స్నేహపూర్వకంగా ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. మండపాల ఏర్పాటుదారులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తమ పేర్లు, సమాచారం అందించాలన్నారు. ఎస్పీ చందనాదీప్తి ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో గణేష్ మండల నిర్వాహకులతో సమావేశం జరుపుతున్నామన్నారు. విద్యుత్ చౌర్యం చేయకుండా చలాన్‌కట్టి విద్యుత్ వినియోగించుకోవాలన్నారు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే చట్టపరమై చర్యలుంటాయన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సహదేవ్, ఎస్ఐ ప్రకాశ్‌గౌడ్, ట్రాన్స్‌కో ఏఈ అహ్మద్, గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



మండపాల నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ వెంకట్‌రెడ్డి

పాపన్నపేటలో

పాపన్నపేట: పండుగలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని పాపన్నపేట ఎస్ఐ సందీప్ రెడ్డి పేర్కొన్నారు. రెండు పండగలు ఒకేసారి వస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, వినాయక మండపాల కమిటీ సభ్యులతో సోమవారం మండల కేంద్రం లోని మంజీరాగార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను కూడాశాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల నుంచి మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.


శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ

హరితహారాన్ని విజయవంతం చేయాలి

• మెదక్ ఆర్డీవో నగేష్

టేక్మాల్: టేక్మాల్ మండలంలో హరితహారం కార్యక్రమాన్ని ప్రజలందరినీ భాగస్వాములు చేసి విజయవంతం చేయాలని మెదక్ ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి నగేష్ పిలుపునిచ్చారు. సోమవారం టేక్మాల్ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 3, ఎంపీడీవో శాఖకు సంబంధించి 2, ఎంఈవో కార్యాలయానికి సంబంధించి 1 మొత్తం ఆరు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అనంతరం వివిధశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఆర్డీవో మాట్లాడుతూ హరితహార కార్యక్రమం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలను ఏకం చేసి విజయవంతం చేయాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురియాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ప్రతి గ్రామంలో ఇంటికో మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు విష్ణువర్ధన్, మర్రి ప్రదీప్, కృష్ణ, ప్రతాప్, నాగరాజు, సుధాకర్, నర్సింలు, సంధ్యారాణిలతో పాటు మండంలోని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో నగేష్



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న భవన నిర్మాణ కార్మికులు

'ఇసుక మాఫియాను అరికట్టండి'

నిజాంపేట: రాష్ట్రంలో ఇసుక మాఫియాను అరికట్టి, ఇసుక కృత్రిమ కొరత లేకుండా చూడాలని భవన నిర్మాణం కార్మికసంఘ మెదక్‌జిల్లా అధ్యక్షుడు సత్యం నిజాంపేట మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రజలకు ఇసుక అవసరాలకు అనుగుణంగా సరఫరా చేసి, పనిలేక పస్తులుంటున్న భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు. కార్మికులు ఇసుక కృత్రిమ కొరతతో పనుల్లేక కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ. 10 లక్షలు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

రైతుల నుంచి విన్నపాల స్వీకరణ

నిజాంపేట: ఇరిగేషన్, సీఏడీ విభాగం తెలంగాణరాష్ట్రం వారు ప్రతిపాదించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ ముఖ్యపనులకై రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ద్వారా అనుమతి కోరుతూ ప్రజావిన్నపాలు స్వీకరించేందుకు 24వ తేదీన మెదక్‌లోని బాలాజీ గార్డెన్‌లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని నిజాంపేట మండల తహసీల్దార్ ఆనంద్‌రావు పేర్కొన్నారు. కావున మండలంలోని నస్కల్ గ్రామం మినహా మిగతా అన్ని గ్రామాల ప్రజలు హాజరుకావాలన్నారు.

'తట్టు, రుబెల్లా వ్యాధులను నిర్మూలిద్దాం'

అల్లాదుర్గం : ప్రాణాంతకమైన తట్టు, రుబెల్లా వ్యాధిని తరిమేందుకు 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకాలను వేయించాలని అల్లాదుర్గం మండలంలోని ముప్పారం గ్రామ సర్పంచ్ సుజాత భేతయ్య కోరారు. సోమవారం గ్రామంలో నిర్వహించి ఈ టీకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

'తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయండి'

అల్లాదుర్గం : ఐదు వందల జనాభా కలిగిన గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపధ్యంలో అల్లాదుర్గంలోని గిరిజనతండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటుచేయాలని తండావాసులు ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, అల్లాదుర్గం మండల ప్రత్యేక అధికారి సీతారామారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మాట్లాడుతూ దరఖాస్తులు త్వరతగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయాశాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో విద్యాసాగర్, తహసీల్దార్ అమీనోద్దీన్, ఆయా శాఖల అధికారులు రత్నమాల, సురేందర్, చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు దుస్తుల పంపిణి

హవేళీఘణపూర్: సోమవారం మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయంలో జాగృతి నాయకులు రమేశ్‌గౌడ్, మెదక్ మండల వ్యవసాయాధికారి రెబల్‌సన్ ఆర్థిక సహాయంతో రాజిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కప్పురాయిపల్లి తండాకు చెందిన ఇద్దరి పేదవిద్యార్థులైన కడావాత్ శ్రీకాంత్, అనిల్‌కు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెబల్‌సన్ మాట్లాడుతూ మానవత దృక్పథంతో తనకు తోచినంత సహాయం చేశానని, మరికొందరు అధికారులు కూడా సహాయం అందించాలన్నారు. ఈ బట్టల పంపిణీలో జిల్లా వ్యవసాయాధికారి పరుశురాం నాయక్, బీసీ సంక్షేమశాఖ జిల్లాఅధికారి సుధాకర్, తహసీల్దార్ సత్యానారాయణ, మండల వ్యవసాయశాఖ అధికారిణి నాగమాధురి, టీఆర్‌ఎస్ నాయకులు సాయిలు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువు కుటుంబానికి వెలుగు

• మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

మెదక్ అర్బన్: ఆడపిల్లల చదువు.. కుటుంబానికి వెలుగని మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక 20వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో బేటీపడావో -బేటీబాచావో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు చిన్నారులు రాఖీ కట్టారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రేణుక, ఆయా భాగ్య పాల్గొన్నారు.



చైర్మన్‌కు రాఖీ కడుతున్న చిన్నారులు

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం

• టీజీహెచ్‌ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌రెడ్డి



మెదక్ జిల్లా జాక్ స్టీరింగ్ కమిటీ

మెదక్ అర్బన్: రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పరిష్కారం కాని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కలిసి ఉద్యమించాలని టీజీహెచ్‌ఎంఏ అధ్యక్షుడు, రాష్ట్ర స్టీరింగ్‌కమిటీ సభ్యుడు మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో జిల్లాస్థాయి ఉపాధ్యాయసంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను వ్యతిరేకిస్తూ ప్రభుత్వంపై దశలవారీగా ఒత్తిడి పెంచాలనే నిర్ణయించామన్నారు. అందులో భాగంగా 28న జిల్లా కేంద్రంలో భారీర్యాలీ నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవుకు జాక్ పూర్తి మద్దతినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ, టీటీఎఫ్, టీపీఆర్‌టీయూ, టీజీహెచ్‌ఎంఏ, టీటీయూ బాధ్యులు శ్రీనివాస్, ప్రణీద్‌కుమార్, మధుసూదన్, సత్యనారాయణ, శ్రీరాములు, నాగేశ్వర్‌రావు, విజయ్‌నిర్మల, దిలీప్, రాజ్‌గోపాల్, జగన్నాథం, ప్రకాశ్‌రావు, కిష్టయ్య, రాజయ్య, శశికుమార్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

హవేళీఘణపూర్: సోమవారం డైట్‌కళాశాలలో పూర్తిస్థాయిలో లెక్చరర్లు లేకపోవడంతో విద్యార్థులకు సరైన బోధన అందడం లేదని టీజీవీపీ జిల్లాఅధ్యక్షుడు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాన్నిముట్టడించి వినతిపత్రం అందజేశారు. ముట్టడిలో టీజీవీపీ మండలకన్వీనర్ విజయ్, కృష్ణ, రాజు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

పెద్దశంకరంపేట : సేంద్రియ ఎరువుల వాడకంపై మండల పరిధిలోని ముసాపేటలో రైతులకు ఇంటివద్దకు వెళ్లి పేట మండల వ్యవసాయాధికారి రత్నం సోమవారం అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. జీవామృతం, గోవుమూత్రం, గోపేడ లతో కషాయం ఎలా తయారుచేయాలో వివరించారు. వీటిని వాడడంవల్ల పంటలలో అధిక దిగుబడి వస్తుందన్నారు. ఆమె వెంట వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సావిత్రి, స్వాతి, జ్యోత్స్న, తదితరులున్నారు.



ముసాపేటలో అవగాహన కల్పిస్తున్న ఏవో రత్నం

'పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి'

టేక్మాల్: వినాయక చవితి, బక్రీద్ పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని టేక్మాల్ ఎస్ఐ ఎల్లాగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు వీరప్ప, సిద్ధయ్య, సలీం, ఆయా గ్రామాల సర్పంచులు వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లాగౌడ్

మెదక్‌లో

మెదక్ క్రైం: గణేష్ నవరాత్రి ఉత్స వాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో శాంతియు తంగా జరుపుకో వాలని మెదక్ పట్టణ సీఐ భాస్కర్ అన్నారు. సోమవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నిర్వాహకులు గణేష్ మండపాల సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హవేళీఘణపూర్‌లో

హవేళీఘణపూర్: వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మండల శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన ఈ సమావేశంలో మెదక్ రూరల్ ఎస్ఐ లింబాద్రి, వివిధగ్రామాల సర్పంచులు, గణేష్ మండపాలనిర్వాహకులు, ఎంపీటీసీసభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్దన పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

హవేళీఘణపూర్: విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యనందించాలని డీఈవో సరోజినీదేవి పేర్కొన్నారు. సోమవారంమండల పరిధి సర్దన ఉన్నతపాఠశాలను తనిఖీచేసి, రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కనీస సామర్థ్యాలైన త్రీఆర్‌ఎస్‌లు కచ్చితంగా రావాలని రాబోయే పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్‌మూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో సరోజినీదేవి

'ఎమ్మెల్యేపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయి'



మాట్లాడుతున్న ఎంపీపీ హరికృష్ణ, నాయకులు

శివ్వంపేట: ఎమ్మెల్యే మదన్‌రెడ్డిపై ప్రతిపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు పబ్బా రమేశ్‌గుప్తాలు అన్నారు. సోమవారం శివ్వంపేటలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కౌడిపల్లిలో డీఎస్పీ కార్యాలయం ఏర్పాటును సవరించుకున్నా గానీ ప్రతిపక్షాలు రాద్దాంతం చేస్తున్నాయని అన్నారు. గత కాంగ్రెస్ హయాంలో సునీతారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో పాలిటెక్నిక్, 400కేవీ సబ్‌స్టేషన్‌ను నర్సాపూర్‌లో స్థలం ఉన్నా, గోమారానికి తరలించారన్నారు. కావాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారన్నారు. నాయకులు అర్జున్, ధర్మారెడ్డి, రమణాగౌడ్, గడ్డమీది కృష్ణాగౌడ్, లక్ష్మినర్సయ్య, కొండల్‌రావు పాల్గొన్నారు.

చండూర్‌లో రుబెల్లా టీకాలు

చిలప్‌చెడ్: మండల పరిధిలోని చండూ గ్రామంలో రుబెల్లా టీకాలను పంపిణీ చేసినట్లు హెల్త్ సూపర్‌వైజర్ మార్తా తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రుబెల్లా వ్యాక్సిన్‌ను 9నెలల శిశువు నుంచి 15సంవత్సరాల పిల్లలకు టీకాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మిరాజు, ప్రధానోపాధ్యాయులు కొండల్‌రెడ్డి, చెన్నయ్య, ఉపాధ్యాయులు మోహన్, శంకర్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో వైద్యాధికారులు ఉండాలి

● **డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రమేష్**

కొల్చారం: ప్రజలకు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రమేశ్ తెలిపారు. సోమవారం కొల్చారం మండల పరిధిలోని రంగంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులు సమయపాలన పాటించి ప్రతి గ్రామంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని అన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కౌడిపల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. సోమవారం టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు విజయ్‌కుమార్, జ్ఞానప్రకాశ్, ఆంజనేయులు, త్యాగరాజు విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబరు 1న ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షన్ విద్రోహదినంగా ప్రకటిస్తూ నల్లబ్యాడ్జీలతో కలెక్టరేట్‌ల వద్ద నిరసన, ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పోరాట కమిటీ పిలుపు మేరకు ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు.

ప్రజల మన్ననలు అందుకున్న ఆర్డీవో

నర్సాపూర్: నూతన డివిజన్‌గా ఏర్పడిన నర్సాపూర్‌కు ఆర్డీవో బాధ్యతలు తీసుకున్న వెంకటేశ్వర్లు అతి తక్కువ కాలంలోనే డివిజన్ ప్రజల హృదయాల్లో నిలిచాడని తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ (టీబేస్) సంఘం జిల్లా అధ్యక్షుడు పెంట్యానాయక్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఆర్డీవో వెంకటేశ్వర్లు ఉత్తమ అవార్డు అందుకున్నందుకు టీబేస్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు పెంట్యానాయక్ మాట్లాడుతూ స్థానికంగా ఉంటూ వివాదాలకు దూరంగా అందరి మన్ననలు పొందుతూ ప్రభుత్వ పథకాలను విజయవంతంగా నిర్వర్తిస్తూ ఉత్తమ ఆర్డీవో అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. టీబేస్ నాయకులు రాంచందర్, లాలు, చందర్, గణేష్, రవి, రాజు, భీంలా, చెన్నా, పంతులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'లో దరఖాస్తుల వెల్లువ

నర్సాపూర్: ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం 14 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శ్రవణ్‌కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం కూడా ఈ కార్యక్రమంలో 14 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో ఎక్కువగా రెవెన్యూపరమైన భూ సమస్యలు, పింఛన్లు విషయమై వచ్చాయన్నారు. ఈ ప్రజావాణిలో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తితో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో



కౌడిపల్లి ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

చిలప్‌చెడ్‌లో

చిలప్‌చెడ్: మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మూడు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ సాదత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండలంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ రోజు మూడు దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో రెండు డబుల్‌బెడ్‌రూం కోసం, ఒకటి వృద్ధాప్య పెన్షన్ కోసం వచ్చినట్లు చెప్పారు. మండలంలో ఎటువంటి సమస్యలు ఉన్నా ఈ ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు ఎల్లయ్య, సంగయ్య, సంజీవులు, ఉస్మాన్‌ఆలీ, వీఆర్ఏ ఉన్నారు.

కొల్చారంలో

కొల్చారం: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి జయరాజ్ పేర్కొన్నారు. సోమవారం కొల్చారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి రాని అధికారులకు మెమోలు జారీ చేయాలని ఎంపీడీవోకు సూచించినట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. గతంలో గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ట్యాంకర్లు పెట్టిన వారికి బిల్లులు చెల్లించాలని వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వరిగుంతంలో తాగునీటి సమస్యపై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వామన్‌రావు, తహసీల్దార్ రమేశ్, ఆర్ఐ రాము తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో

శివ్వంపేట: మండల కేంద్రమైన శివ్వంపేటలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అధికారులు నిర్వహించగా, రెండు దరఖాస్తులు వచ్చాయి. శివ్వంపేటకు చెందిన గాజుల రవీందర్ డబుల్‌బెడ్‌రూం కోసం దరఖాస్తు చేసుకోగా, శభాష్‌పల్లికి చెందిన లలిత ఒంటరి మహిళ పెన్షన్ మంజూరి చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ యునూస్, ఎంపీడీవో కౌసల్యాదేవి, ఎంఈవో బుచ్యానాయక్, పీఆర్‌ఏఈ విల్సన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నవ్యశ్రీ, ఐకేపీ ఏపీవో అనంతయ్య ఉన్నారు.

కౌడిపల్లిలో

కౌడిపల్లి: ప్రజావాణి కార్యక్రమంలో కౌడిపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి మూడు దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం కౌడిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖలకు చెందిన అధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కౌడిపల్లి మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి, కూకుట్లపల్లి, కంచన్‌పల్లి గ్రామాల నుంచి మూడు దరఖాస్తులు అందాయని, వీటిలో రెవెన్యూకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలు, నాగ్సాన్‌పల్లి శివారులోని సర్వే నంబరు 92లో భూమి సర్వే చేయాలంటూ పలువురు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ ప్రత్యేక అధికారి వినోద్‌కుమార్, ఎంపీడీవో సత్యనారాయణ, వ్యవసాయ అధికారి రాజు, ఉపాధి హామి ఏపీఎం అంజిరెడ్డి, ఐకేపీ ఏపీఎం సంగమేశ్వర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పండుగలను సోదరభావంతో నిర్వహించాలి

● **శాంతికమిటీ సమావేశంలో ఆర్డీవో, డీఎస్పీ**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వర్లు

నర్సాపూర్: అపోహలకు తావులేకుండా సోదరభావంతో కుల,మతాలకతీతంగా పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నర్సాపూర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు, తూప్రాన్ డీఎస్పీ భాస్కర్‌లు తెలిపారు. సోమవారం సాయంత్రం నర్సాపూర్‌లో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్డీవో, డీఎస్పీలు మాట్లాడారు. ముఖ్యంగా వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ముఖ్యంగా మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండపాలు ఏర్పాటు చేసే సమయంలో ఇతరులకు, సమీపంలోని వారికి ఎటువంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద నిర్వాహకులు ఎప్పుడూ ఉంటూ తగిన జాగ్రతలు తీసుకోవడమే కాకుండా రాత్రిపూట ఇద్దరు ఖచ్చితంగా అక్కడే ఉండాలని సూచించారు. చట్టాన్ని ఎవరు తమ చేతిలోకి తీసుకోకుండా ఏదైనా ఘటన జరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. నర్సాపూర్ పట్టణం శాంతియుతంగా ఉండే ప్రాంతంగా పేరుందని, దీన్ని ఇదేవిధంగా కాపాడుతూ ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలువాలని ఆర్డీవో, డీఎస్పీలు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ తిరుపతిరాజ్, తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తి, ఎంపీడీవో శ్రవణ్‌కుమార్, సర్పంచ్ వెంకటరమణారావు, ఎస్ఐ వెంకటరాజ్‌గౌడ్, ఈవో శ్రీదేవిలతో పాటు ఆయా పార్టీల నాయకులు అశోక్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, ఆంజనేయులుగౌడ్, సురేశ్, శ్రీనివాస్, గులాంమహ్మద్, మహ్మద్, సంజీవ్, ఆంజనేయులుగౌడ్, రషీద్, జమాల్, యాదగిరి, జ్ఞానేశ్వర్, రిజ్వాన్ పాల్గొన్నారు.

కొల్చారంలో

కొల్చారం: వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవద్దని మెదక్ రూరల్ సీఐ రామకృష్ణ తెలిపారు. సోమవారం కొల్చారం బాబా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి మండలంలో ఉన్న గ్రామాలకు చెందిన యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులు జరిపే ముందు వినాయకుల వద్ద డిజే సౌండ్‌తో పాటు ప్రజలకు ఇబ్బందికరమైన సౌండ్ ఏర్పాటు చేయవద్దని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమంలో కరెంటుతో జాగ్రతగా ఉండాలని సూచించారు. రాత్రిపూట వినాయకుడి మండపం వద్ద జాగ్రత పాటించాలని అన్నారు. పోలీసులకు సహకరించి వినాయక చవితి పండుగను విజయవంతం చేసేందుకు అందరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్, సిబ్బంది మహేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

• తూప్రాన్‌లో 12, మనోహరాబాద్‌లో 2, చేగుంటలో 9 దరఖాస్తులు

తూప్రాన్: తూప్రాన్ పట్టణంలో ఎంపీడీవో చెన్న మనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో 11దరఖాస్తులు, మనోహరాబాద్ మండలానికి సంబంధించి మరో దరఖాస్తు వచ్చింది. మనోహరాబాద్‌లో నిర్వహించిన ప్రజావాణిలో 2 దరఖాస్తులు వచ్చాయి. తూప్రాన్ పంచాయతీ పరిధిలో తాతపాపన్‌పల్లికి వెళ్లేదారిలో రోడ్డుకు ఇరువైపుల వేస్తున్న చెత్తను తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. తూప్రాన్ పంచాయతీ 16వ వార్డు సభ్యురాలు చంద భారతమ్మ సోమవారం తూప్రాన్ ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. రోడ్డుకు ఇరువైపుల చెత్తను వేయడంతో ఈ రోడ్డున వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తాతపాపన్‌పల్లి దారిలో ఉండటంతో రోగాలు వచ్చే వీలుందని, వెంటనే తొలగించాలని ఆమె వినతి చేశారు. బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలోని పడాలపల్లిని వేరు చేసి మరో పంచాయతీగా ఏర్పాటు చేయాలని బ్రాహ్మణపల్లి గ్రామస్తులు వినతి చేశారు. అల్లాపూర్ రోడ్డు నుంచి ఆర్డీవో ఆఫీసు వరకు మురుగు కాలువ నిర్మించాలని ఉపసర్పంచు నందాల శ్రీనివాస్, రామాలయం మార్గంలో కమాన్ వద్ద మురుగు కాలువ స్లాబ్ నిర్మాణం చేయాలని 9వ వార్డు సభ్యురాలు బొల్లు రమాదేవి వినతి చేశారు. ఉపాధి పనులకు కూలీ డబ్బులు రావడంలేదని, తక్కువగా కూలి వస్తుందని బ్రాహ్మణపల్లి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మురుగు కాలువలు శుభ్రం చేయడంలేదని బ్రాహ్మణపల్లికి చెందిన గజం వీరేశం ఫిర్యాదు చేశారు. తూప్రాన్‌లో సర్వేనంబర్ 664/ఆ 26 గుంటల్లో ఏలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని బీమరి నర్సింలు ఫిర్యాదు చేశారు. పట్టదారు పాసుపుస్తకంలో అనుభవదారు తప్పుగా వస్తుందని సవరించాలని తూప్రాన్‌కు చెందిన బి.రాజు, కుటుంబీకులందరికీ రేషన్ బియ్యం రావడంలేదని తూప్రాన్‌కు చెందిన గజ్జెల రాములు, కలెక్టర్ ఉత్తర్వులు అమలు చేయడంలేదని ఇస్లాంపూర్‌కు చెందిన నర్సింహ, మాసాయిపేట రైల్వే స్టేషన్ (నాగులపల్లి)లో ఇనుపస్తంభాలు తొలగించాలని బొగ్గుల సురేష్ ఫిర్యాదు చేశారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో ఇంటి ముందర మురుగునీరు నిలిచి ఇబ్బందిగా ఉంటుందని రెడ్డిమల్ల మాధవరెడ్డి ఫిర్యాదు చేశారు. తూప్రాన్ ప్రజావాణిలో డిప్యూటీ తహసీల్దారు అర్చన, ఈవోపీఆర్డీ రాఘవరావు, ఏఈ స్వాతి, ఏఈవో రాజు పాల్గొన్నారు. మనోహరాబాద్‌లో మండల ప్రత్యేక అధికారి కోటాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో రెండు దరఖాస్తులు వచ్చాయి. మండలంలోని జీడిపల్లి, కూచారంలలో రేషన్‌కార్డును మంజూరు చేయాలని ఇరువురు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో తహసీల్దారు నజీబ్ అహ్మద్, డిప్యూటీ తహసీల్దారు టెక్నాల్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సరిత, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



తూప్రాన్ ప్రజావాణిలో బ్రాహ్మణపల్లివాసుల వినతి



నార్సింగి ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న అధికారులు

చేగుంటలో

చేగుంట: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని నార్సింగి మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. చేగుంట, నార్సింగి మండలకేంద్రాలలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా చేగుంటలో 9 దరఖాస్తులు, నార్సింగిలో 4 దరఖాస్తులు వచ్చాయి. చేగుంటకు చెందిన జులేకా బేగం, రుక్మాపూర్‌కు చెందిన భాగ్యలక్ష్మి ఒంటరి మహిళల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా డబుల్‌బెడ్రూంల కోసం రుక్మాపూర్‌కు చెందిన బాలమణి, చేగుంటకు చెందిన శ్రీశైలం, రాకేష్, గౌతమ్‌లు దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధిహామీ జాబ్‌కార్డు కోసం పులిమామిడికి చెందిన జ్యోతి, సిద్ధవ్వలు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, నార్సింగి తహశీల్దార్ కృష్ణవేణి, ఈవో పద్మావతి, చేగుంటలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఈవోపీఆర్డీ ఉమాదేవి, ఎంపీడీవో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

డబుల్‌బెడ్రూంల కోసం శేరిపల్లి గ్రామస్థుల వినతి

నార్సింగి(చేగుంట): మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో డబుల్‌బెడ్రూంలు నిర్మించి ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్ కృష్ణవేణికి శేరిపల్లి గ్రామస్తులు సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు ఇచ్చిన వినతిపత్రాన్ని జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకువస్తానని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి స్థల సేకరణ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.

పాఠశాలల్లో టీకాల శిబిరాలు ఏర్పాటు



పిల్లలకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

తూప్రాన్‌రూరల్: చిన్నపిల్లల్లో వచ్చే తట్టు, రుబెల్లా ప్రాణాంతక వ్యాధుల నిర్మూలనకు నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కొనసాగుతోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి పాఠశాలలకు వెళ్లి టీకాల శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ యావాపూర్,తూప్రాన్, మనోహరాబాద్ గ్రామాల్లోని పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసి పిల్లలకు టీకాలు వేశారు. తట్టు వ్యాధి, రుబెల్లా వైరస్ నుంచి పిల్లల ఆరోగ్యాలను కాపాడేందుకు తల్లిదండ్రులు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. . ఈనెల17న మొదలైన టీకాల కార్యక్రమం వచ్చే నెల 25వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షుడిగా స్వామి

వెల్దుర్తి: తెలంగాణ జాగృతి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాణెపల్లికి చెందిన ప్యాట స్వామిని నియమించారు. స్వామిని జిల్లా అధ్యక్షురాలు మల్లిక నియమించారు. ఎన్నికైన స్వామి మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ జాగృతి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్‌చారికి, అధ్యక్షురాలు మల్లికకు, జిల్లా జాగృతి సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

తూప్రాన్: నిరుద్యోగ యువతీయువకులకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమం చేపడుతున్నట్లు ఇందిరా క్రాంతిపథం ఏపీఎం రామకృష్ణ, జాబ్ రిసోర్స్ పర్సన్ సాయిచందు వివరించారు.దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం కింద నిరుద్యోగులైన యువతీ యువకులకు ఇంగ్లీష్ వర్క్ రీడినెస్ అండ్ కంప్యూటర్ కోర్సును 90రోజుల శిక్షణ అందజేస్తున్నట్లు వివరించారు. ఎస్ఎస్‌సీ పాస్, ఇంటర్, డిగ్రీ పాస్/ఫెయిల్ అయిన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 100శాతం జాబ్ గ్యారంటీతో శిక్షణను అందజేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు సాయిచంద్ 9652882296లను సంప్రదించాలని సూచించారు.

ఘనంగా 'పొలాల అమావాస్య'

తూప్రాన్: తూప్రాన్ పట్టణంలో ఆర్యవైశ్యులు, విశ్వకర్మలు సోమవారం పొలాల అమావాస్య పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని మహంకాళి ఆలయం సమీపంలోని పోచమ్మ గుడి వద్ద పూజలు చేశారు. శ్రావణ అమావాస్యను పొలాల అమావాస్యగా పేర్కొంటారు. మహిళలు భక్తి, శ్రద్ధలతో గ్రామదేవత పోచమ్మ (పోలేరమ్మ) పూజిస్తారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకుంటారు.

నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

నార్సింగి(చేగుంట): నార్సింగి మండలం నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా మియాపూర్ శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం నార్సింగిలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మియాపురం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా షైలారం కిషన్, పైడ్యాపుల భిక్షపతి, కార్యదర్శులుగా మన్నె కవిరాములు, షైలారం సత్యనారాయణ, కోశాధికారిగా మన్నె పెద్దరాములు, కార్యవర్గసభ్యులుగా మహేష్, వెంకటేష్, గణేష్, చిన్నశంకర్‌లను ఎన్నుకున్నారు.

జన్మ నక్షత్రాల ప్రకారం మొక్కలు నాటిన అధికారులు

చేగుంట: హరితహారం కార్యక్రమంలో భాగంగా జన్మనక్షత్రాల ప్రకారం అధికారులు మొక్కలు నాటారు. మండలపరిధిలోని బి.కొండాపూర్ గ్రామంలోని లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ ఆవరణలో తమతమ జన్మనక్షత్రాల ప్రకారం మొక్కలను నాటారు. మండల ప్రత్యేకాధికారి వెంకటరెడ్డి రోహిణి నక్షత్రం కాగా అల్లనేరేడు, ఎంపీడీవో అనిల్‌కుమార్ భరణి నక్షత్రం. ఉసిరి, మేషరాశి ప్రకారం ఎర్రచందనం, ఈవోపీఆర్డీ ఉమాదేవి మకర రాశి ప్రకారం మర్రి, సూపరింటెండెంట్ వెంకట్రావురెడ్డి మేషరాశి ప్రకారం ఎర్రచందనం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణరాజిరెడ్డి, ఏపీవో ఆదినారాయణ పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

మనోహరాబాద్ (తూప్రాన్): వినాయక నవరాత్రులు, బక్రీద్ ఉత్సవాలను స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని మనోహరాబాద్ ఎస్ఐ వరప్రసాద్ సూచించారు. సోమవారం మనోహరాబాద్ పోలీసుస్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వరప్రసాద్ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు నవరాత్రుల కోసం ఏర్పాటు చేస్తున్న భక్తులే నిమజ్జనం చేయాలని సూచించారు. డీజే సౌండ్‌లను ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినాయక నవరాత్రులు, బక్రీద్ పండుగలలో హిందూ, ముస్లింలు కలిసిమెలసి ఉత్సవాలు చేసుకొని సోదరభావం చాటాలన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వినాయక నవరాత్రి ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.



మనోహరాబాద్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ వరప్రసాద్



చేగుంటలో మాట్లాడుతున్న సీఐ వెంకట్‌రెడ్డి

చేగుంటలో

చేగుంట: వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ వెంకట్‌రెడ్డి సూచించారు. చేగుంట పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించగా రామాయంపేట సీఐ వెంకట్‌రెడ్డి హాజరై మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నిర్వాహకులు తప్పనిసరిగా గ్రామ పంచాయతీ, పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. వివాదాస్పద స్థలాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయరాదని, సూచించారు. చేగుంట ఏఎస్ఐ రాంచందర్‌నాయక్, యాదవరెడ్డి పాల్గొన్నారు.

నార్సింగిలో

నార్సింగి(చేగుంట): వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి అని రామాయంపేట సీఐ వెంకటరెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రమైన నార్సింగిలోని శబరిమాత ఆలయ ఆవరణలో సోమవారం హిందూ ముస్లింలతో పాటు వివిధ యువజన సంఘాల సభ్యులతో శాంతికమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో రామాయంపేట సీఐ వెంకట్‌రెడ్డితో పాటు నార్సింగి తహశీల్దార్ కృష్ణవేణి, ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు.

వెల్దుర్తిలో

వెల్దుర్తి: ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు, ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు శాంతియుతంగా జరుపుకోవాలని వెల్దుర్తి ఎస్ఐ కిషన్ నాయక్, పోలీస్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ సూర్యానాయక్‌లు తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో గణేష్ నవరాత్రుల్లో వినాయక మండపాల నిర్వాహకులు ముందే తమకు సమాచారం అందించాలని సూచించారు. నిబం ధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే కేసులు తప్పవన్నారు. సమావేశంలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఏఈ పెంట్యానాయక్ మాట్లాడుతూ వినాయక మండ పాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు రూ. 250 చెల్లించి, విద్యుత్ కనెక్షన్ల కోసం అనుమతి తీసుకోవాలని సూచించారు.

జనపదమే..జానపదం

శ్రమ జీవులు పనిలో అలసిపోయినప్పుడు దాన్ని మరిచిపోయేందుకు పాటను బాణీలతో కైకట్టుకొని జానపదాన్ని సృష్టించారు. అలా జనపదమే జానపదమైంది. దుక్కిదున్నినప్పుడు.. మోట కొట్టినప్పుడు.. నాట్లు వేసినప్పుడు.. పంట కోసినప్పుడు.. ఒక్కో సందర్భంలో ఒక్కో పాట పుట్టింది. పల్లకీ మోసే బోయలు ఆ బరువును మరిచిపోయేందుకు ఓహోఓహోఓం.. ఓహోఓహో.. అంటు పాడిన పాట జానపదమైంది. కొండల్లో కోనల్లో నివసించే కోయలు, గోండులు, చెంచులు రేలారే.. రేలా అన్న పదాలు పాటలుగా మారాయి. వడ్లు దంచుతున్నప్పుడు వచ్చే సుయ్..సుయ్ అనే శబ్ధం సువ్వి..సువ్వి.. సువ్వన్నాలారా అనే సువ్వి పాటగా మారింది. కాలక్రమేణ జానపదం ప్రతి విషయంలో భాగమైంది. ఉద్యమంలో గళమెత్తింది. వినోదంగా మారి ఆనందాన్నిచ్చింది. ఈ కళకు ప్రత్యేక పేరొచ్చింది. ఎల్లలు దాటింది. ప్రపంచంలోనే గుర్తింపు వచ్చింది. అయితే నేడు కళను నమ్ముకున్న కళాకారుల పరిస్థితి దారుణంగా మారింది.

- తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రధాన పాత్ర పోషించిన కళాకారులు
- ఉద్యమంలో పాల్గొన్నా కొందరికి ఉద్యోగాలు రాలేదు
- రాష్ట్రం ఆవిర్భవించాక కూడా అన్యాయమే
- జానపద దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి
- కళాకారుల విన్నపం
- నేడు ప్రపంచ జానపద కళల దినోత్సవం



హుస్నాబాద్ / సంగారెడ్డి రూరల్ : జానపదకళలు ఒకప్పుడు తెలంగాణ సంస్కృతికి నిదర్శనంగా ఉండేవి. కాలక్రమంలో వీటికి ఆదరణ తగ్గిపోయింది. దేశంలో ఏ ఉద్యమం మొదలైనా దానికి జానపద కళాకారులు తమ కళతో ప్రాణం పోసేవారు. తెలంగాణ ఉద్యమంలోనూ తమదైన శైలిలో పాటలు, నాటకాల రూపంలో పోరాటాలు చేశారు. కానీ రాష్ట్రం ఏర్పడ్డాక తమని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను కళాకారులుగా గుర్తించి ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నారు.

పల్లెల్లో పుట్టిన కళ

జానపద పాట పుట్టింది పల్లెల్లో. పురుడు పోసుకుంది జనం సమస్యల్లో. జోల పాట, లాలి పాట, ఈల పాట, నారుపాట, నాట్లపాట, కన్నీరు పాట, అప్పగింతల పాట, కరువు పాటలే కాకుండా అనేక చైతన్యభరితమైన పాటలు జానపదం నుంచి వచ్చినవే. రాజుల జయించిన విజయాలు, గాథలను, స్వాతంత్ర్య సమరయోధులు, దేశ చరిత్ర, రాజకీయాలపై అనేక సందర్భాల్లో చరిత్రకనుగుణంగా కథలు, పాటల రూపంలో కళ్లకు కట్టినట్టు చూపించే నైపుణ్యత జానపద కళాకారులకు ఉంది.

తెలంగాణ సాయుధ పోరాటం నుంచి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జానపదాలు ప్రధాన భూమిక పోషించింది. నిజాం నిరంకుశ విధానాలను ఎండగడుతూ ఉద్యమ కారులు, కళాకారులు బుర్రకథలు, జానపద పాటలు, గొల్లసుద్దుల వంటి కళారూపాలతో ప్రజలను చైతన్యం రగిలించారు.. ఉద్యమం వైపు నడిపించారు. అప్పుడు ప్రజలను ఉద్యమంలో ఏకం చేసింది పాటలే. నక్సల్బరీ ఉద్యమంలో కూడా పాటనే ప్రముఖ పాత్ర పోషించిది. ఉవ్వెత్తున లేచిన తెలంగాణ మలిదశ ఉద్యమానికి పాటలు, కళారూపాలే జీవం పోశాయి. ప్రజలను కదిలించాయి. తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేశాయి.

జానపదంలో 31రకాల కళలు

జానపద కళల్లో సుమారు 31 కళలున్నాయి. సాధన శూరులు, పాండవుల వారు, భజనలు, కోలాటాలు, బాగోతాలు, జడ కోలాటం, పీరీలు, గుస్సాడీ, జింసా, మద్దెల దరువు, లంబాడి, పోతరాజులు, జమడిక, బైండ్ల, పాంబాల, డప్పు నృత్యాలు వంటి కళారూపాలున్నాయి. చిందుయక్షగానం, చిరుదలభజన, చెక్కభజన, సాధనసురులు, శారదకాళ్లు, సర్కస్ కళలతో పాటు మాష్టికళాకారులు, బహురూప కళాకారులు, బాలసంతు, భజనకీర్తనలు, ఏర్పుల, బుర్రకథలు, హరిదాసుకథలు, ఒగ్గుకథ, ఎరుకసోది, కోలాట జెడకొవ్వులు, పిట్టపంచాంగం, లంబాడి నృత్యాలు, పల్లె గాయకులు, నాటక ప్రదర్శన ఇచ్చేవారితో పాటు మరికొందరు ఈ జానపద కళాకారుల కోవకే వస్తారు.

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

మిద్దెరాములు, చుక్క సత్తయ్య వంటి వారు ఒగ్గు కథకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారు. తెలంగాణ ఉద్యమం చాలా మంది కళాకారులను వెలుగులోకి తెచ్చింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులు ముఖ్యపాత్ర పోషించారు. ధూంధాం కార్యక్రమాలతో ప్రజలను ఉద్యమాల వైపు నడిపించారు. గతంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడానికి కళాకారులను వినియోగించుకునేది. ఉద్యమంలో కళాకారులను పాత్రను గుర్తించిన టీఆర్ఎస్ ప్రభుత్వం 500 మంది కళాకారులకు ఉద్యోగాలిచ్చింది. అయితే తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో చైతన్య పరిచిన అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వలేదనే విమర్శలున్నాయి. అప్పుడు ఉద్యమంలో భాగస్వాములైన అనేక మంది కళాకారులు ప్రస్తుతం ఇటు కళా ప్రదర్శనలు లేక,అటు ఉద్యోగాలు రాక కష్టతరంగా జీవనం గడుపుతున్నారు.

ఉద్యమంలో భాగమైనా ఉద్యోగాల్లేవు

తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన తమకు ఉద్యోగాలు రాలేదని హుస్నాబాద్‌కు చెందిన కళాకారులు తిప్పర్తి శ్రీనివాస్, గద్ద సంపత్, కొడముంజ రవీందర్ తెలిపారు. మొదట తమకు ఉద్యోగాల కోసం కాల్ లెటర్ వచ్చాయని ఆ తరువాత ఉద్యోగాలు ఇవ్వలేదని గద్ద సంపత్ తెలిపారు. తనకు కాల్ లెటర్, ఉద్యోగం కోసం అపాయిట్‌మెంట్ లెటర్ ఇచ్చి కూడ ఉద్యోగంలోకి తీసుకోలేదని తిప్పర్తి శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికైనా తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

వీరి డిమాండ్లు ఇవే

- కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలి. ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలి.
- ఇళ్లు, స్థలాలు లేని వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలి.
- ప్రమాద బీమా కింద రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. హెల్త్ కార్డులు ఇవ్వాలి.
- కళాకారుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలి.
- వృద్ధ కళాకారులకు రూ.3 వేల పింఛన్ ఇవ్వాలి. జీవన భృతి కల్పించాలి.
- జానపద ఆడిటోరియం నిర్మించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.
- ప్రపంచ జానపద దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి.

జానపద కళను బతికించండి



జానపద కళలు మరుగునపడి కళాకారులు ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది కూలీ పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జానపద కళాకారులను గుర్తించకుండా అప్పుడే పుట్టిన ధూంధాం కళాకారులను మాత్రమే ప్రభుత్వం కళాకారులుగా గుర్తించి ప్రోత్సాహకాలు అందించింది. తెలంగాణ రాష్ట్రం వచ్చినా జానపదకళాకారులకు అన్యాయమే జరిగింది. సీఎం కేసీఆర్ కళాకారులను గుర్తించి ప్రోత్సహించాలి. కళను బతికించాలి.

- ఎల్లయ్య, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారులు సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు



తమను ఆదుకోవాలని సంగారెడ్డి కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కళాకారులు (ఫైల్)

ఉల్లాసం ఉరకలేసింది. ఉత్సాహం ఉప్పొంగింది. క్రీడాకారుల విన్యాసాలు ఆకర్షించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మొత్తానికి వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ లెవెల్ బాల్‌గేమ్స్ ఆరంభం వేడుకలు అదిరాయి. వివిధ జిల్లాల నవోదయ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో తమ సత్తాను చాటారు. క్రీడాకారుల కవాతు.. గౌరవ వందనాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి నవోదయ విద్యాలయాల సమితి మాజీ డిప్యూటీ కమిషనర్ శఠగోపన్ ప్రసంగం అందరిలో ప్రేరణ కలిగించింది.

ఆరంభ వేడుక అదిరింది



జ్యోతిని వెలిగిస్తున్న ముఖ్యఅతిథులు

- వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఘనంగా ప్రారంభమైన క్లస్టర్ లెవెల్ బాల్‌గేమ్స్
- పాల్గొన్న రాష్ట్రంలోని వివిధ నవోదయ విద్యాలయాల విద్యార్థులు
- అట్టహాసంగా సాగిన క్రీడాపోటీలు
- ముఖ్య అతిథిగా హాజరైన నవోదయ విద్యాలయాల సమితి మాజీ డిప్యూటీ కమిషనర్ శఠగోపన్

వర్గల్ : స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో క్లస్టర్ లెవెల్ బాల్‌గేమ్స్ సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థుల కేరింతలు, అరుపులు, చప్పట్లు, కేకల మధ్యన విద్యాలయం ప్రాంగణం మార్మోగింది. ఉత్సాహ వాతారవణంలో నవోదయలో క్రీడోత్సవం ఆరంభమైంది. ఈ ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథిగా నవోదయ విద్యాలయాల సమితి మాజీ డిప్యూటీ కమిషనర్ శఠగోపన్ హాజరయ్యారు. ముందుగా రాష్ట్రంలోని 9 జిల్లాల నవోదయ విద్యాలయాల నుంచి వచ్చిన క్రీడాకారులు కవాతు నిర్వహించి ముఖ్యఅతిథులకు గౌరవ వందన చేశారు. అనంతరం ముఖ్య అతిథులు క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శఠగోపన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నవోదయ విద్యాలయాలకు కేంద్ర ప్రభుత్వం అందిచే ప్రోత్సాహకం ఎంతో బాగుందన్నారు. నవోదయ విద్యా సంస్థలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంతో గుర్తింపు ఉందన్నారు. నవోదయాల్లో విద్యార్థుల చదువులు, క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోనే వారు మంచి ప్రతిభావంతులు అవుతున్నారన్నారు. నవోదయ విద్యార్థుల్లో చాలామంది ఉన్నత స్థాయిల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నవోదయ విద్యాలయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందన్నారు. అనంతరం వేదికపై ఆరో తరగతి విద్యార్థిని దీప్తి చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది. అలాగే విద్యార్థులు బోనాల నృత్యాలు చేసి అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం ఆట స్థలంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకాలకు క్రీడా పోటీలు ప్రారంభించారు. హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర ఆటల్లో విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ సమితి మాజీ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ఎస్‌రెడ్డి, జడ్పీటీసీ అయ్యగాల్ల పోచయ్య, ఎస్ఐ శ్రీధర్, ప్రన్సిపాల్ వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వర్‌రావుతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోచ్‌లు పాల్గొన్నారు.



హ్యాండ్‌బాల్ ఆడుతున్న విద్యార్థులు



బాస్కెట్‌బాల్ ఆడుతున్న విద్యార్థులు



భరత నాట్యం చేస్తున్న విద్యార్థిని దీప్తి



గౌరవ వందనం చేస్తున్న విద్యార్థులు



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థినులు



బతుకమ్మ పాటకు నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పత్రికా పఠనంతో
భాషపై పట్టు

- గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రాంగణంలో సివిల్ సర్వీసెస్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్‌పై అవగాహన
- ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు డాక్టర్ బి.ప్రసాదరావు



మాట్లాడుతున్న ప్రసాదరావు

పటాన్‌చెరు రూరల్ : పత్రికా పఠనం వల్ల భాషపై పట్టు సాధించవచ్చని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు డాక్టర్ బి.ప్రసాదరావు అన్నారు. గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలో సివిల్ సర్వీసెస్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్ అనే అంశంపై సోమవారం ఆయన ప్రసగించారు. విద్యార్థులు రోజూ పత్రికా పఠనం చేయాలని, అదే ప్రగతికి సోపానంగా మారుతుందని పేర్కొన్నారు. ఆసక్తిని బట్టి తెలుగు లేదా ఇంగ్లిష్ పేపర్లు చదవాలని సూచిచారు. ఇది భావ వ్యక్తీకరణకు తోడ్పడుతుందన్నారు. సామాజిక, వర్తమాన అంశాలపై అవగాహన పెంపొందుతుందన్నారు. సంపాదకీయాలను (ఎడిటోరియల్స్) చదవడం వల్ల లోతైన విశ్లేషణతో పాటు ఆయా అంశాలపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాయాలని చాలామంది విద్యార్థులు ఉత్సుకతతో ఉంటారని, అందుకు ప్రణాళికతో చదవాలని సూచించారు. పోటీపరీక్షలకు విద్యా పరిశోధన, శిక్షణ జాతీయ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) 8 నుంచి 12వ వరకు పుస్తకాలను చదివితే ప్రయోజనం ఉంటుందన్నారు. సివిల్ సర్వీస్‌లో ఉద్యోగం పొందడం వల్ల సమాజ సేవ చేసే అవకాశంతో పాటు గౌరవ మర్యాదలు లభిస్తాయని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి కూడా కొంత సమయం వెచ్చించాలని సూచించారు. పరిశోధనపై ఆసక్తి ఉన్న విద్యార్థులు కొంత సమయం దానికి కేటాయించాలని, అభిరుచితో పరిశోధిస్తే మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయినప్పుడు తన వృత్తి జీవితంలో అత్యంత క్లిష్ట పరిస్థితులను చవిచూశానని ఆయన చెప్పారు. అప్పటి ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఆరేడుగురు ముఖ్యమంత్రులు వైఎస్‌కు నివాళులు అర్పించడానికి వచ్చారని, అదేరోజు జంటనగరాలలో వినాయ నిమజ్జనం ఉండడంతో చాలా ఆందోళనకు గురికావాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. సమన్వయంతో పనిచేయడం ద్వారా అంతా ప్రశాంతంగా ముగిసిపోయేట్టు చూశామని వివరించారు. నిబద్ధతతో పనిచేసిన అధికారుల వల్లే అది సాధ్యపడిందన్నారు. అంతకుముందు గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం హాస్టల్స్ చీఫ్ వార్డెన్ ఆయనను సత్కరించారు.



ప్రసాదరావుకు ఆహ్వానం పలుకుతున్న గీతం విద్యార్థిని

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

	Author	Book
A.	Y.V.Reddy	(i) A Life in Science
B.	C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C.	Arundhati Roy	(iii) Matoshree
D.	Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017
3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

